17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

సోమవారం | 29 ఏప్రిల్ 2024 | పేజీలు 12


## చిత్తూరుకి విచ్చేసిన జనరల్ అబ్జర్వర్ కైలాశ్ వాంఖడే



జనరల్ అబ్జర్వర్ కైలాశ్ వాంఖడేని మర్యాదపూర్వకంగా కలిసిన చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో బాగంగా చిత్తూరు జిల్లాకు విచ్చేసిన జనరల్ అబ్జర్వర్, 170-నగరి అసెంబ్లీ, 171-జి.డి. నెల్లూరు ఎస్సి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి జనరల్ అబ్జర్వర్ కైలాశ్ వాంఖడేని ఆదివారం ఉదయం ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద మర్యాద పూర్వకంగా కలసిన జిల్లా జాయింట్ కలెక్టర్ 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు.చిత్తూరు ఆర్ డి ఓ 173 పూతలపట్టు ఎస్ సి అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి జి.చిన్నయ్య ఉన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

- అరాచక పాలన అంతానికి సంసిద్ధం కావాలి
- 500 మంది వైసీపీ నాయకులను టీడీపీలోకి ఆహ్వానం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రోజురోజుకీ ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది తిరుపతిలో ఎన్డీఏ కూటమికి భారీ ప్రజాదరణ లభిస్తుంది. అయితే జనసేన వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆరణి శ్రీనివాసులు ప్రకటన నుంచి వైసీపీ నాయకులు భారీగా పార్టీలు మారుతున్నారు. ఈ సందర్భంగా 35వ డివిజన్ భవాని నగర్ నుంచి వైసిపి నాయకులు ఆ పార్టీని వీడి భారీగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవ నారాయణ రెడ్డి, 35వ డివిజన్ కార్పొరేటర్ ఆర్ సి మునికృష్ణ ఆధ్వర్యంలో గంగమ్మ ఆలయం మాజీ బోర్డు సభ్యులు, హరిబాబు ఆయనతోపాటు హేమాద్రి, రమణ, రాజశేఖర్, అడ్వకేట్స్ దేవరాజులు, ఢిల్లీ బాబు, కే నాగరాజు, రాఘవ, రాజు, మొగిలి రెడ్డి, ఆనంద్, వి ఆర్ నాయుడు, గోపి, హేమేశ్వర్, లతీఫ్, దినేష్, రామలింగారెడ్డి సుమారు 500 మంది తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆదివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్డీఏ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ విచ్చేసి పార్టీలో చేరిన నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. తిరుపతిలో వైసిపి అరాచక

మిగతా 2లో



వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులతో ఎన్డీఏ కూటమినేతలు

## రెండవసారి ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి

- ఎన్నికల పోలింగ్ విధులు కేటాయించబడిన సిబ్బంది వారికి కేటాయించబడిన నియోజక వర్గ నిర్దేశిత శిక్షణ
- కేంద్రంలో మే2న శిక్షణకు తప్పక హాజరు కావాలి
- కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** పోలింగ్ సిబ్బంది రెండవ సారి ర్యాండమైజేషన్ ప్రక్రియ ఈసిఐ నిర్దేశిత వెబ్సైట్ నందు సార్వత్రిక ఎన్నికలు 2024 సాధారణ పరిశీలకులు ఉజ్వల్ కుమార్ ఘోష్, కే.జ్యోతి సమక్షంలో, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పకడ్బందీగా పూర్తి అయిందని, తద్వారా ఎన్నికల పోలింగ్ విధులు కేటాయించబడిన సిబ్బంది వారికి కేటాయించబడిన నియోజక వర్గ నిర్దేశిత శిక్షణ కేంద్రంలో మే2న శిక్షణకు తప్పక హాజరు కావాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు నిర్దేశిత వెబ్సైట్లో పోలింగ్ సిబ్బంది రెండవ దఫా ర్యాండమైజేషన్ ప్రక్రియ సాధారణ ఎన్నికల పరిశీలకులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో చేపట్టి పూర్తి చేసినట్లు కలెక్టర్ స్పష్టం చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమీషన్ ఏప్రిల్ 28వ తేదీన పోలింగ్ సిబ్బంది రెండవ దఫా ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టాలని ఆదేశించడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ర్యాండమైజేషన్ కోసం సాఫ్ట్ వేర్ ను అభివృద్ధి చేయడం జరిగిందని, ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో డిఈఓ లాగిన్ నుంచి ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో పోలింగ్ సిబ్బంది రెండవ దఫా



ర్యాండమైజేషన్‌ను చేపట్టామన్నారు. ఇందులో ప్రిసైడింగ్ అధికారులు 2094 మంది, సహాయ పోలింగ్ అధికారులు 2094 మంది, ఇతర పోలింగ్ సిబ్బంది 8376 మంది రిజర్వ్‌తో కలిపి వెరసి మొత్తం 15936 మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నారని తెలిపారు. పోలింగ్ పార్టీ (1ప్రిసైడింగ్ అధికారి, ఐదుగురు పోలింగ్ సిబ్బంది కలిపి మొత్తం ఆరుగురు పోలింగ్ పార్టీ)గా ఏర్పాటు చేయడమైందన్నారు. ర్యాండమైజేషన్ ప్రక్రియ అసెంబ్లీకి సంబంధించిన ఏడు నియోజకవర్గాలకు, నగరి నియోజక వర్గానికి చెందిన పుత్తూరు వడమాల పేట మండలాలకు, తిరుపతి పార్లమెంటు నియోజక వర్గానికి

మిగతా 2లో

## తిరుచానూరు సర్పంచ్ అనుచరుల అవినీతి ఆగడాలకు హద్దు లేదా..!



- వారిని కట్టడి చేసే వారే లేరా...!
- భక్తుల నుండి ముక్కు పిండి పార్కింగ్ డబ్బులు వసూళ్లు
- రూ .కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూముల్లో ప్లాట్లు వేసి కొత్త కాలనీలు ఏర్పాటు కు అనుచరులు రంగం సిద్ధం
- నిత్యం ఇసుక గ్రావెల్‌లలో అనుచరుల దందాలు
- పట్టించుకోని రెవెన్యూ, మైన్స్ సంబంధిత అధికారులు
- సర్పంచ్ అనుచరుల నుండి రక్షణ కల్పించాలని స్థానికులు, బాధితులు ఒకపక్క భక్తుల మరో పక్క విజ్ఞప్తి

తిరుచానూరు మేజర్‌న్యూస్: ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రం తర్వాత తిరుపతి జిల్లాలో చెప్పుకోదగ్గ ఆలయం తిరుచానూరు శ్రీ పద్మావతి ఆలయం. అలాంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో తిరుచానూరు సర్పంచ్ అనుచరులు అవినీతి, ఆగడాలకు దౌర్జన్యాలకు హద్దు పద్దు లేకుండా పోతుంది. ఏకంగా రూ. కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములను సైతం కబ్జా చేస్తున్నారు. కబ్జా చేసిన భూముల్లో ప్లాట్లు వేసి అమ్మే పరిస్థితికి వచ్చారు. వస్తున్నారు. అంతేకాకుండా ప్రభుత్వ భూముల్లోనే ప్లాట్లు వేసి కోట్లాది రూపాయల అనుచరుల జోబుల్లో కి వెళుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. మరోపక్క నిత్యం శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల నుండి రెట్టింపు డబ్బులు పార్కింగ్ పేరుతో ముక్కు పిండి వసూళ్లు చేస్తున్నారు. ప్రశ్నించిన భక్తులపై దాడులకు దిగుతున్నారు. అంతేకాకుండా మరోపక్క రాత్రి వేళల్లో పెద్ద ఎత్తున ఇసుక గ్రావెల్ దందా జరుగుతున్న అటు కన్నెత్తి చూసే అధికారులే కరువయ్యారు. ఆ పంచాయతీలో ఇంత జరుగుతున్న అటు సంబంధిత రెవెన్యూ మైన్స్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై పలు అనుమానాలు కలుగుతున్నాయి. స్థానికులు బాధితులు అమ్మవారి భక్తులు తెలిపిన వివరాల మేరకు... తిరుచానూరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ అనుచరులు పక్క ప్లాన్ ప్రకారం కింది స్థాయి రెవెన్యూ సిబ్బంది ని భయభ్రాంతులకు గురి చేస్తూ వారి నుంచి పంచాయతీ పరిధిలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో తెలుసుకొని అటు పెమట ప్లాన్ ప్రకారం ఆ భూములను కబ్జా చేస్తున్నారు. ప్రధానంగా ముళ్ళపూడి పాడిపేట తదితర ప్రాంతాల్లోరూ . కోట్లు విలువ చేసే ప్రభుత్వ భూములు ఇప్పటికే కబ్జాకు గురయ్యాయి గురి అవుతున్నాయి. అలాగే. శ్రీ పద్మావతి అమ్మవారి దర్శనార్థం వచ్చే భక్తుల నుండి పార్కింగ్ పేరుతో రెట్టింపు డబ్బులను వసూలు చేస్తున్నారు. ప్రశ్నించిన వారిపై దౌర్జన్యంగా సర్పంచ్ అనుచరులు దాడికి కొన్ని సందర్భాల్లో వారిని గాయపరిచి ఆసుపత్రి పాలు చేసిన సంఘటనలు కూడా అనేకం. ఉన్నాయి అని బాధితుల నుంచి వినిపిస్తున్న సమాచారం. అంతేకాకుండా అడ్డొచ్చిన వారిని చితగ్గొడుతూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. మరోపక్క

మిగతా 2

## సెక్టోరియల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

- వృద్ధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి.. కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్ న్యూస్:** పిఓల విధులకు సంబంధించి సెక్టోరియల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక జడ్పీ సమావేశం హాల్ నందు జిల్లా జాయింట్ కలెక్టర్ 172 చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం రిటన్నింగ్ అధికారి పి.శ్రీనివాసులు,డి ఆర్ ఓ.బి. పుల్లయ్య, శిక్షణ అసిస్టెంట్ కలెక్టర్ హిమ వంశీ లతో కలసి 2024 సార్వత్రిక ఎన్నికలలో బాగంగా మే 12 న ఎన్నికల సామగ్రి పంపిణీకి సంబంధించి 13న పోలింగ్ ముందు పోలింగ్ తర్వాత నిర్వహించాల్సిన వివిధ అంశాలపై రిటన్నింగ్ అధికారులు, సెక్టోరియల్ అధికారులు,తహశీల్దార్లు కు ఒక్క రోజు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ మనకు ఇంకా 10 రోజులు మాత్రమే మిగిలి ఉందని, ఈ 10 రోజులలో సెక్టోరియల్ అధికారులు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని, ఏమైనా సమస్యలు ఉంటే ఆర్‌ఓల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవలన్నారు. మే 11,12, 13 న సెక్టోరియల్ అధికారులు ఏమి చేయాలి ఏమి చేయకూడదని దాని పై పూర్తి అవగన కలిగి ఉండాలని, పిఓల విధులకు సంబంధించిన ప్రతి అంశంపై సెక్టోరియల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పిఓలు మాక్ పోల్ నుండి పోలింగ్ పూర్తి అయ్యేవరకు విధులను జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. పిఓతో పాటుగా ఐదుగురు పోలింగ్ సిబ్బంది ఉంటారని, మైక్రో అబ్జర్వర్ వెబ్ కాస్టింగ్



అధికారులకు దిశా నిరశం చేస్తున్న కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సగిలి షన్మోహన్

మిగతా 02 ▸▸

## వైసీపీ నుంచి టీడీపీలోకి భారీ చేరికలు

( మొదటి పేజీ తరువాయి...)

పాలన అంతానికి సమయం ఆసన్నమైనదన్నారు. ఎన్ డి ఏ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకొని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నాయకులకు తెలుగుదేశం కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు గెలిపే లక్ష్యంగా పనిచేస్తామని తెలుగుదేశం పార్టీలో చేరిలా నాయకులు స్పష్టం చేశారు. వైసీపీ కుట్రలు, కుతంత్రాలు సాగనివ్వమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు వట్టికుంట శంకర్నారాయణ, 35వ డివిజన్ అధ్యక్షులు శ్రీధర్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాటకం వెంకటేష్, రాము, బీసీ నాయకులు నెలవాయి మురళి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## హద్దు లేదా..!

( మొదటి పేజీ తరువాయి...)

రాత్రి పగలు అనే తేడా లేకుండా స్వర్ణముఖి నది నుండి ట్రాక్టర్ల ద్వారా ఇసుక ఏరులై పారుతున్న సర్పంచ్ అనుసరులని పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఇంకొక పక్క తిరుచానూరు కి సంబంధించిన చెరువులో మట్టిని ఓ ప్రైవేటు వ్యక్తికి కట్టబెట్టి అతని నుండి సర్పంచ్ అనుచరులు డబ్బులు వసూలు చేస్తూ దందా చేస్తున్నారు. ఇటు స్థానికలను అటు అమ్మవారి భక్తులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ నిత్యం వారిని నరక వేదన చేస్తున్న సర్పంచ్ అనుచరులను అటు రెవెన్యూ ఇటు మైన్స్ అధికారులు పట్టించుకోక నిద్రమత్తులో ఉంటున్నారనే ఆరోపణలు పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు బాధితులు అమ్మవారి బాధిత భక్తుల నుంచి వినిపిస్తున్న ఆరోపణలు. సర్పంచ్ అనుచరులు చేస్తున్న ఆగడాలు దౌర్జన్యాలపై సంబంధిత రెవెన్యూ మైన్స్ అధికారులు తగు చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేసి అమ్మవారి భక్తులకు అండగా నిలబడతారని ఆశిద్దాం.

**మరిన్ని వివరాలు వచ్చే సంచికలో ...**

## పెనుమూరులో పూర్వ విద్యార్థుల కలయిక



పెనుమూరు పులిగుండు టూరిజం వద్ద
**1991-92 సంవత్సరం పూర్వ విద్యార్థులు**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** పెనుమూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1991-92 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల కలయిక ఆదివారం జరిగింది. పెనుమూరు లోని పర్యాటక కేంద్రమైన పులిగుండు టూరిజం వద్ద పూర్వ విద్యార్థుల కలయిక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సుమారు 92 మంది పూర్వ విద్యార్థులు ఒకచోటకు హాజరయ్యారు. 32 ఏళ్ల సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల తమ కుటుంబాలతో కలిసి ఉత్సాహంగా ఒకరికి ఒకరు పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఓ పండుగ వాతావరణం లో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. మరి కొంతమంది స్నేహితులు తమ జీవితాల్లో జరిగిన ఆందక్షణాలు, గతంలో తమ పాఠశాలలో జరిగిన తీపి తమ జ్ఞాపకాలను ఆనందోత్సవాల్లో మునిగితేలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా తోటి స్నేహితులతో పూర్వ విద్యార్థుల కలయిక లో భాగంగా ఓ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి వెనుకబడిన స్నేహితుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు అందరూ సహకరించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మహమ్మద్ రఫీ, దూది నిరంజన్, కారేటి జ్యోతిశ్వర్ రెడ్డి, గుత్తా గీతారాణి, కేశవులు, వినాయక, జ్ఞాన కిషోర్ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇండియన్ స్కూల్ అవార్డ్స్ సొంతం చేసుకున్న - డా.బషీర్ తపస్య



**రేణిగుంట, మేజర్ న్యూస్:** ఇండియన్ స్కూల్ అవార్డ్స్ సొంతం చేసుకున్న రేణిగుంట డాక్టర్ బషీర్ తపస్య పాఠశాల శనివారం ముంబైలో జరిగినటువంటి ఇండియన్ స్కూల్ అవార్డ్స్ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బషీర్ తపస్య అధినేత విక్రమ్ శాలి, పాఠశాల డైరెక్టర్ కె అనూష. ప్రముఖ పుణ్యక్షేత్రమైన టువంటి తిరుమల ముఖ ద్వారంలో ఉన్న రేణిగుంటలో ప్రారంభించిన పాఠశాలలో విద్యార్థులకు విద్యార్థుల యొక్క భవిష్యత్తుకు సంపూర్ణ అభివృద్ధిని పెంపొందించడం, విద్యావేత్తలు, లక్షణమని నమ్ముతున్నామన్నారు. నేడు ఈ అవార్డు సొంతం చేసుకోవడానికి ముఖ్య కారణం తపస్య పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సహాయక సిబ్బంది, తోర్పాటే అని ఆయన తెలిపారు.

## ప్రశాంతంగా ఏపీసెట్ పరీక్షలు



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నత విద్యామండలి పక్షాన ఆంధ్ర విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన ఏపిసెట్-2024 పరీక్షలు తిరుపతి కేంద్రంలో ప్రశాంతంగా జరిగాయి. తిరుపతిలోని ఎస్వి యు కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, యస్వీయూ కాలేజ్ ఆఫ్ సైన్స్, శ్రీపద్మావతి మహిళా యూనివర్సిటీ, యస్వీ ఆర్ట్స్ కాలేజ్, పద్మావతి డిగ్రీ కాలేజి లలో నిర్వహించారు. ఈ పరీక్షకు 4073 మంది అభ్యర్థుల హాజరు కావలసి ఉండగా 3365 మంది హాజరైనట్లు ఏపిసెట్ - రీజినల్ కోఆర్డినేటర్, ఎస్వి యు బయోకెమిస్ట్రీ ఆచార్యులు యస్ డి యస్ మూర్తి తెలిపారు. దీనికి ముందు పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించారు.

## సెక్టోరియల్ అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలి

( మొదటి పేజీ తరువాయి...)



వీడియో గ్రాఫర్ పోలీస్ సిబ్బంది ఉంటారన్నారు. పి ఓ లు పోలింగ్ రోజు ప్రతీది పి ఓ డైరీ తో పాటుగా అన్ని ఫార్మ్స్ పూర్తి చేయాలన్నారు. మే 13 ఉదయం 5.30 గంటలకల్లా పోలింగ్ ఏజెంట్ల సంక్షమలో మాక్ పోల్ చేయాలని, తప్ప కుండా 50 ఓట్లు వేయాలని, వేసిన స్లిప్ లో మాక్ పోల్ సిల్ వేసి బ్లాక్ కవర్ లో పెట్టి సిల్ చేయాలన్నారు. పోలింగ్ ఏజెంట్ల కు ముందు రోజే పాస్ లు ఇవ్వాలని, 17 సి కాపీని ఏజెంట్లు కు ఇవ్వాలన్నారు. మే 3, 4 తేదీలలో పి ఓ లు ఏ పి ఓ ల కు సంబందిత నియోజకవర్గాల లో ఆర్ ఓ సెక్టోరియల్ అధికారుల ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సెక్టోరియల్ అధికారులకు 5 నుండి 8 పోలింగ్ కేంద్రాలను కేటాయించడం జరిగిందని, ప్రతి పోలింగ్ కేంద్రాల ను సెక్టోరియల్ అధికారులు పరిశీలించి పోలింగ్ కేంద్రాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాల ఏర్పాటు చేసుకోవాలన్నారు. 7 రోజుల ముందు నుండి సెక్టోరియల్ అధికారులకు మెజిస్ట్రేట్ పవర్ ఉంటుందని తెలిపారు. 25 చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి రెండు బ్యాలెట్ యూనిట్లు ఉప యోగించవలసి ఉంటుందని, సెక్టోరియల్ అధికారితో పాటు ఒక టెక్నీకల్ అసిస్టెంట్ బ్యాలెట్ యూనిట్, కంట్రో యూనిట్ వి వి ఫ్యాట్ లను పని చేస్తున్నాయా లేదని ఒక్క సారి పరిశీలించుకోవాలిని, బి యు, సి యు, వి వి ఫ్యాట్ ల కనెక్షన్స్ ఏవిదంగా చేయలన్నదాని పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పి ఓ లు, ఏ పి ఓ లు, ఓ పి ఓ లు, మైక్రో అబ్జర్వర్‌లు, వీడియోగ్రాఫర్‌లు, వెబ్‌కాస్టర్లు, సంబంధిత నియోజకవర్గాల ఆర్ ఓ ప్రధాన కార్యాలయం, పంపిణీ కేంద్రం పంపిణీ అండ్ రిసీప్షన్ సెంటర్ నందు మే 12 ఆదివారం ఉదయం 7.30 గంటలకల్లా రిటర్నింగ్ అధికారి ముందు రిపోర్ట్ చేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ప్రకారంగా జిల్లాలో 7 అసెంబ్లీ నియోజవర్గాల కు 25 చిత్తూరు పార్లమెంట్ కు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని, మే 13 న సోమవారం ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటలకు వరకు పోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గాల కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ వద్ద సుమారు 2 వేల మందికి సరిపడే విధంగా పెండ్యాలు, వివిధ రకాల కౌంటర్లను ఏర్పాటు చేసి వారి అందరికీ ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేయాలన్నారు. మధ్యాహ్నం భోజనం చేసి ఒంటిగంట నుండి వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బస్సు లు బయలుదేరి వెళ్లి పోలింగ్ కేంద్రం లో ఫర్నిచర్స్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. 13వ తేదీ పోలింగ్ పూర్తయిన తర్వాత రిసెప్షన్ సెంటర్ లో కూడా పోలింగ్ సామాగ్రి తో పాటు ఆల్ మెటీరియల్స్ ను పి ఓలు, ఏపీఓలు సెక్టోరియల్ ఆఫీసర్లు ద్వారా రిసెప్షన్ సెంటర్లో అందజేయాలన్నారు. 750 మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రం నందు లైటింగ్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్స్, కుర్చీలు, త్రాగునీరు ఏర్పాటు చేయాలని సంబంధిత సెక్టోరియల్ అధికారులను ఆదేశించారు. అనంతరం 31 మండలాలకు సంబందించిన సెక్టోరియల్ అధికారుల కు బి యు, సి యు, వి వి ప్యాట్ల ద్వారా మాక్ పోల్, మరియు వివిధ రకాల ఫామ్స్ పై పూర్తి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు, జి డి.నెల్లూరు, నగరి, పుంగనూరు, పలమనేరు, కుప్పం అసెంబ్లీ నియోజకవర్గాల రిటన్నింగ్ అధికారులు చిన్నయ్య, వెంకట శివ, వెంకట్రామి రెడ్డి, మధుసూదన్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, శ్రీనివాసులు, ఈ వి యం ల మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ శ్రీదేవి, ట్రైనింగ్ నోడల్ అధికార్లు డాక్టర్ రాజ్యలక్ష్మి, ఎస్ కె.రబ్బానీ బాషా, చిత్తూరు నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జె.అరుణ, మున్సిపల్ కమిషనర్లు, సెక్టోరియల్ ఆఫీసుర్లు, తహాశీల్దార్ల తదితరులు పాల్గొన్నారు.

## రెండవసారి ర్యాండమైజేషన్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి

(మొదటి పేజీ తరువాయి...)

సంబంధించిన ప్రిసైడింగ్ అధికారి, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఇతర పోలింగ్ సిబ్బంది, మైక్రో అబ్జర్వర్ వివరాలను NIC సాఫ్ట్ వేర్ నందు ఆన్లైన్ ద్వారా చేపట్టి పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల పోలింగ్ విధులు కేటాయించబడిన సిబ్బంది వారికి కేటాయించబడిన నియోజక వర్గ నిర్దేశిత శిక్షణ కేంద్రంలో మే2న శిక్షణకు తప్పక హాజరు కావాలని ఆదేశించారు. పోలింగ్ సిబ్బంది రెండవ దఫా ర్యాండమైజేషన్, అలాగే మైక్రో అబ్జర్వర్ ర్యాండమైజేషన్ ప్రక్రియపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి రెండవ దఫా పోలింగ్ సిబ్బంది ర్యాండమైజేషన్, అలాగే మైక్రో అబ్జర్వర్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ సజావుగా పూర్తి కావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ ఓ పెంచల కిషోర్, మ్యాన్ పవర్ మేనేజ్మెంట్ అధికారి ఎస్డిసి చంద్ర శేఖర్ నాయుడు, ఐ.టి నోడల్ అధికారి వేంకటేశ్వర రావు, తదితర అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని రామచంద్రపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి అన్నారు. ఆదివారం వేప కుప్పం పంచాయతీలో మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటు వేసి పులివర్తి నానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి, జేడీ జగన్ రాయల్, నరసింహారెడ్డి, ఉమాపతి నాయుడు, కొరహరి హరి ప్రసాద్ నాయుడు, ముని రామిరెడ్డి, గిరిధర్ రెడ్డి, వేప కుప్పం పంచాయతీ తెలుగుదేశం పార్టీ నాయకులు గంగాధరం రెడ్డి , చిన్నస్వామి రెడ్డి, బొడ్డు సోము రాయల్, కానాల ప్రసాద్ రెడ్డి, కొర్లకుంట నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రావిళ్ళ గిరిబాబు, జవాదు ప్రకాష్ యాదవ్, శంకరయ్య, రూపు రాయల్, బొడ్డు రవికుమార్ రాయల్, సోమశేఖర్ శెట్టి, ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీలో చిటత్తూరు గ్రామస్తులు

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి టీడీపీలోకి వలసలలు కొనసాగుతున్నాయి. తొట్టంబేడు మండలం చిట్టత్తూరు పంచాయతీ, కొత్తకండ్రిగ గ్రామం నుంచి పుట్టా మహేష్ రెడ్డి 100 మంది టీడీపీ లో చేరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ -జనసేన -బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలో ఆహ్వానించారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న తెలుగుదేశం పార్టీలో చేరిన వారు కొత్త కండ్రిగ గ్రామం నుంచి సిరిగిరి అంకిరెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, గంగిరెడ్డి, కృష్ణ రెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, ప్రసాద్ నాయుడు, రామిరెడ్డి, పరందామయ్య, సుధాకర్. శివనాధపురం నుంచి కనికచలం, ప్రభాకర్, గోపాల్, రాజమణిక్యం, అన్బు అలగన్, వెన్నెల, అరులమై, శరణ్య 100 మంది చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ నవరత్నాల గుడి కట్టి మోస పోయమని గుడి కట్టిన డబ్బు ను సైతం తిరిగి చెలించలేదని ఆవేదన వ్యక్తం చేసారు, ఈ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలు ఎమ్మెల్యే చేస్తున్న దౌర్జన్యాలను భరించలేక బొజ్జల గోపాల కృష్ణారెడ్డి పాలన కోసం బొజ్జల సుధీర్ రెడ్డికి మద్దతు తెలుపుతూ వారి గెలుపు కోసం కృషి చేయడానికి పార్టీలో చేరామని తెలిపారు.



తెలుగుదేశం పార్టీలో చేరుతున్న గ్రామస్తులు

## మన పార్టీ సైకిల్ గుర్తుకు ఓటేసేలా అవగాహన కల్పిద్దాం



**దొరవారిసత్రం మేజర్‌న్యూస్:** ఉమ్మడి పార్టీల తెలుగుదేశం అభ్యర్థి నెలవల విజయశ్రీ విజయం కోసం మనం దరం సైకిల్ గుర్తుకు ఓటేసేలా ఓట ర్లకు అవగాహన కల్పించాలని నెల వల రాజేష్ దిశ నిర్దేశం చేశారు. ఆది వారం ఆయన మండల పరిధిలోని పార్టీ అధ్యక్షులైన వేమసాని శ్రీనివాసులు నాయుడు స్వగ్రామం సింగనాలతోరులో ఏర్పాటు చేసి 42 బూత్ ఇన్చార్జిలకు అవగాహన సమావేశం నిర్వహించారు. మిగిలిన రెండు వారాల్లో కార్యకర్త నుండి, నాయకుని వరకు పార్టీ విజయం కోసం ప్రచారం నిర్వహించాలని కోరారు. “ బాబును మళ్ళీ రప్పిద్దాం “ అన్న దిశగా రాష్ట్ర అభివృద్ధి కోసం తెలుగుదేశం పరిపాలనలోకి వచ్చేలా మన నాయకుడు నారా చంద్రబాబు నాయుడు చేసేలా సమిష్టి కృషి మంచి ఫలితాన్ని ఇస్తుంది అన్నారు. బిజెపి, జనసేన నాయకులతో ప్రచారం సాగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధానకార్యదర్శి మనోహర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు గోనుజకరయ్య, మాజీ ఏకొల్లు ఎంపీటీసీ ఉదయ్ కుమార్, మాజీ సర్పంచ్ కృష్ణమూర్తి, మైనారిటీ సెల్ అధ్యక్షులు షబ్బీర్, సుధాకర్ రెడ్డి, కిషోర్ నాయుడు, పురుషోత్తం యాదవ్, ముత్యాలయ్య, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, ప్రసాద్ నాయుడు, పలు పంచాయితీల ప్రధాన నాయకులు హాజరయ్యారు.

## వైకాపా ముఖ్య నాయకులు టిడిపిలో చేరిక



**పలమనేరు, మేజర్ న్యూస్:** పలమ నేరు రూరల్ మండలం సముద్రపల్లి పంచాయతీ పరిధిలో పలువురు వైకా పా ముఖ్య నాయకులు కార్యకర్తలు మాజీ మంత్రి అమరనాథ రెడ్డి సమ క్షంలో టీడీపీలో చేరారు. ఈ సంద ర్భంగా వైకాపా ప్రభుత్వ వైఫల్యాలను ఆయన ఎత్తిచూపారు. పార్టీలో చేరిన వారిలో పురుషోత్తం శెట్టి, సుబ్రహ్మణ్యం నాయుడు, బాబు నాయుడు, స్వతంత్ర బాబు, వాలంటీర్ కార్తీక్, హరికృష్ణ రెడ్డి, మూర్తి,లోకేష్,శంకర్, సుబ్బయ్య, దామునాయుడు,హరికృష్ణ గౌడు, వెంకటేష్, లక్ష్మణ్, గణేష్ తదితరులు చేరిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులకు తగిన గుర్తింపు తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**- తెలుగుదేశం నేత బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ముదిరాజుల ఆత్మీయ సమావేశం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగింది. ఈ సమా వేశానికి శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జల సుధీర్ రెడ్డి. కోలా ఆనంద్ పల్లమాల సుధీర్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పార్టీలో 500 మందితో చిట్టెటి చిన్న ముదిరాజ్ తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమానికి శ్రీ కాళహస్తి నియోజకవర్గం వివిధ గ్రామాల నుండి ముదిరాజ్ సంఘం సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముదిరాజులకు కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని సుధీర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

## సివిల్ సర్వీస్ పరీక్షలపై అవగాహన సదస్సు



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :నారాయణ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యం లో మే 1వ తేదీన మహతి కళాక్షేత్రంలో ఉదయం 9:30 నుంచి 12.30 గంటల వరకు సివిల్ సర్వీస్-ఇన్సైట్స్ అండ్ స్ట్రాటజీస్ పేరిట సివిల్ సర్వీస్ పరీక్షలపై ఉచిత అవగాహన సదస్సు నిర్వహిస్తు న్నట్లు అకాడమీ సీనియర్ మేనేజర్ అనంతకృష్ణ సాయి తెలిపారు. ఈమేరకు ఆదివారం అకాడమీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ చీఫ్ సెక్రటరీ ఐఏఎస్ రత్నప్రభ ముఖ్య వక్తగా విచ్చేసి విద్యార్థులకు సివిల్ సర్వీస్ పరీక్షలు ఎదుర్కొని లక్ష్యాలను చేరుకునే విధానంపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అలాగే విద్యార్థుల సందేహాలను నివృత్తం చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారిణి రత్నప్రభ రచించిన కలెక్టరమ్మ పుస్తకం ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోం చేసుకొని తద్వారా తమ లక్ష్య సాధనను సుసాధ్యం చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆయనతో పాటు అకాడమీ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర సహకారం కోసం బాబును మళ్లీ రప్పిద్దాం

**- టిడిపి అభ్యర్థి, ఎమ్మెల్యే ఆదిమూలం**



**సత్యవేడు, మేజర్ న్యూస్:** స్వర్ణాంధ్ర సాకారం కోసం చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా రప్పిద్దాం అని టిడిపి అభ్యర్థి, ఎమ్మెల్యే ఆదిమూలం పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం సత్యవేడు మండలంలోని చెరివి,రామచంద్రపురం,ఆరూరు, చంగంబాకం,కొల్లడం,మదనపాలెం,పెద్దవీటి పాకం,వానెల్లూరు, రాళ్ల కుప్పం,గ్రామాలలో ఆపార్టీ మండల అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఓట్లను అభ్యర్థించారు ఈ సందర్భంగా ఆదిమూలం మీడియాలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని 16 లక్షల మంది గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు చంద్రబాబు హయాంలో ఫీజు రీయింబర్స్మెంట్ను అందించిందని తెలిపారు. కానీ ప్రస్తుతం జగన్ ప్రభుత్వం కేవలం 8 లక్షల మందికి ఫీజు రీయింబర్స్మెంట్ ఇవ్వడానికి కష్టపడిపోతుందని విమర్శించారు. అదేవిధంగా టీడీపీ ప్రభుత్వం సుమారు 4,000 మందికి పైగా విద్యార్థులను అంబేద్కర్ విదేశీ విద ద్వారా విదేశీ చదువులను అందించిందని . జగన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నాటి నుంచి ఇప్పటి వరకు ఒక్కరికీ విదేశీ విద్య అందించకపోవడమే కాకుండా ఆ పథకాన్ని సైతం రద్దు చేశారని తెలిపారు. చంద్రబాబు పాలనలో మూడు బిజినెస్ సమ్మిట్ల ద్వారా 5 లక్షల 13 వేల ఉద్యోగాలు కల్పిస్తే జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క బిజినెస్ సమ్మిట్ ద్వారా కేవలం 9,150 ఉద్యోగాలు మాత్రమే ఇవ్వగలిగారని విమర్శించారు. 5 లక్షల వరకు వడ్డీలేని డ్వాక్రా రుణాలు ఇస్తే, . జగన్ రెడ్డి ఆ రుణాలను కేవలం రూ. 3 లక్షలకు కుదించారని తెలిపారు. ఎమ్మెల్యే నుండి సర్పంచ్ వరకు కనీసం నిధులు కూడా ఇవ్వకుండా సీఎం జగన్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ఐదేళ్లలో అటకెక్కించేసారని వాపోయారు. అభివృద్ధి గాడి తప్పిన ఆంధ్రప్రదేశ్ను మళ్లీ అభివృద్ధి పట్టాలెక్కించేందుకు చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రి చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకుడు మునిసిబ్రమణ్యం, నాయకులు సుందరరామిరెడ్డి, మస్తాన్, పరమశివం, సుధాకర్ నాయుడు, ప్రభాకర్ రెడ్డి, వినాయకం, వరలక్ష్మి యాదవ్, అమాస రెడ్డి, లోకయ్య రెడ్డి, అరుల్, గుర్రప్ప, రాంప్రకాష్ యాదవ్, జనసేన నాయకులు బాల,రూపేష్ కుమార్,బిజెపి నాయకులు ముని ప్రతాప్, ముని కృష్ణయ్య, వాసు, ఎమ్మార్పీఎస్ నాయకులు రాఘవయ్య పాల్గొన్నారు

## శ్రీకాళహస్తి అభివృద్ధి బియ్యపు మధుసూదన్ రెడ్డితోనే సాధ్యం

– వైసీపీ మహిళ నేత బియ్యపు వాణిరెడ్డి



వైయస్సార్ పార్టీ ఎన్నికల ప్రచారంలో బియ్యపు వాణిరెడ్డి

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం 7వవార్డు ముత్తరసిపాలెం నుండి శాసనసభ్యులు బియ్యపు మధుసూధన్ రెడ్డి సతీమణి బియ్యపు వాణి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా బియ్యపు వాణి రెడ్డికి ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి. 7వవార్డు ఇంచార్జి కళ్యాణి, శివ, మునిరాజ, రూషేంద్రమని, దీపిక, ప్రకాష్, వళ్ళం గోపి. కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కురుక్షేత్రానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నకు తోడుగా అక్క చెల్లెమ్మలు ఉంటారని తెలిపారు. జగనన్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు, దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ వైస్ చైర్మన్ మిద్దెల హరి, చందర్ రాజు, గుమ్మడి బలకృష్ణయ్య, చల్ల జయరామయ్యా,బొజ్జ ప్రభాకర్,అమర్, పాలమంగలం రవి, ఆర్కాడు శేఖర్,కొట్టే శరవణ, దావల గిరి, కంఠ ఉదయ్, సుందర రామి రెడ్డి, గరికపాటి చంద్ర, శివ యాదవ్ ,ప్రమీలమ్మ, నాగమ్మ, సాగీర్ బీ, షర్మిల ఠాగూర్, అప్పిని సుధాకర్, విజయ్ కుమార్ రెడ్డి, నాయకులు, స్థానిక వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపికి దళితులు అండగా నిలవాలి



**కోట, మేజర్ న్యూస్ :** మే 13వ తేదీ జరుగు సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి దళితులు అండగా నిలవాలని టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి జెన్ని రమణయ్య పేర్కొన్నారు. ఆదివారం కోటలో ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో దళిత ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా జన్ని రమణయ్య మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా పాశం సునీల్ కుమార్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించుకోవలసిన అవసరం దళిత సామాజిక వర్గానికి ఎంతైనా ఉందని తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలు ఇచ్చి 2019లో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీపతి బాబు మాట్లాడుతూ చంద్రబాబు ప్రవేశపెట్టిన బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను మినీ మేనిఫెస్టోను ప్రతి దళిత గడపకు చేర్చాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకొస్తేనే దళిత వర్గాలకు కొండంత అండని అన్నారు. అనంతరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుమూరు మురళి మాట్లాడుతూ మండల దళిత ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన టిడిపి దళిత నాయకులకు ,కార్యకర్తలకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మద్దాలి సర్వోత్తమ రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోను శివకుమార్, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏసుపాక పెంచలయ్య, జిల్లా కార్యదర్శి మర్రి పోలయ్య , మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తిరుమూరు మురళి,మండల పార్టీ ఉపాధ్యక్షుడు మర్రి అనిల్, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు విన్న మాల అనుక్, ఎంపీటీసీలు దారా సురేష్, కొత్తపాలెం ఎంపిటిసి నారాయణ , వాటం భేటీ చంగల్ రావు ,కోటేశ్వరరావు ,పిండి వెంకట కృష్ణయ్య టిడిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పెద్దపంజాణిలో ఏనుగుల బీభత్సం

**పెద్దపంజాణి, మేజర్ న్యూస్:** పెద్దపంజాణి మండలంలో ఆదివారం ఏనుగులు బీభత్సం సృష్టించాయి. మండలంలోని పెద్దకాపల్లి గ్రామ పంచాయతీ ముదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన రైతు సుబ్రహ్మణ్యం కు చెందిన రెండు ఎకరాలు మామిడి తోటను పూర్తిగా ధ్వంసం చేశారు. దీంతో సుమారు 3 లక్షల దాకా మామిడి పంట నష్టం సంభవించినట్లు రైతు తెలిపారు. సుమారు రెండు ఎకరాల మామిడి చెట్లను ఏనుగులు ధ్వంసం చేయడంతో పంట నష్టపోయానని ఆవేదన వ్యక్తం అటవీ అధికారులు ఇకనైనా స్పందించి ఏనుగుల బారి నుండి రైతులను కాపాడాలని ఈ సందర్భంగా రైతులు కోరు తున్నారు.



# ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్‌ని వినియోగించుకోండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్‌ని వినియోగించుకోవాలని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగ సమాఖ్య తిరుపతి జిల్లా అధ్యక్షులు తోటకూర కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆయన మాట్లాడుతూ ఫారం 12 సమర్పించడానికి మే 1 తారీకు చివరి తేదీ కాబట్టి ఎన్నికల విధులు కేటాయించిన ఉద్యోగులందరూ సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లకు ఫారం 12 సమర్పించాలని తెలియజేశారు ఓటు హక్కును ఉద్యోగులందరూ వినియోగించుకోవాలని ఉద్యోగులందరూ ఏ నియోజకవర్గంలో ఓటు ఉన్నా గాని సంబంధిత పనిచేస్తున్న నియోజకవర్గ ఫెసిలిటేషన్ సెంటర్లో ఓటు వేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు సచివాలయ ఉద్యోగులు ఉపాధ్యాయులు అంగన్వాడి వర్కర్లు మరియు ఇతర ఎన్నికలు విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లు వేయడానికి వీలుగా ఏర్పాటు చేస్తున్న ఫెసిలిటేషన్ సెంటర్లు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గ ఆర్వో కార్యాలయల లో ఏర్పాటు చేయాలని కోరారు పోస్టల్ బ్యాలెట్ నిర్వహించే మే 5 న క్యాజువల్ లీవ్ ప్రకటించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# అభివృద్ధిలో చంద్రగిరిని ఆదర్శంగా తీర్చిదిద్దాం

**- సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరాలంటే.. మళ్ళీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి రావాలి**

**- అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా వైఎస్సార్సీపీ ప్రణాళిక**

**- మన ఊరికి..మన మోహిత్ కార్యక్రమానికి విశేష స్పందన**

**- బైక్ ర్యాలీతో కేక పెట్టించిన యువత**

**- నెన్నూరు పంచాయతీలో విస్తృతంగా వైఎస్ఆర్సీపీ ఎన్నికల ప్రచారం**

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** సీఎం జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులు, ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సహకారంతో చంద్రగిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దామని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పేర్కొన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే చేరాలంటే రాష్ట్రంలో మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి వస్తేనే సాధ్యమని స్పష్టం చేశారు. ఆదివారం రామచంద్రాపురం మండలం నెన్నూరు పంచాయతీలో చేపట్టిన మన ఊరికి.. మన మోహిత్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. రామాపురం నుంచి నెన్నూరు వరకు యువత చేపట్టిన భారీ బైక్ ర్యాలీ ఆకట్టుకుంది. అంతకుముందు మండల నాయకులు పార్టీ రంగులతో కూడిన గజమాలతో చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని ఘనంగా స్వాగతం పలికారు. పంచాయతీలో విస్తృతంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ముందుగా రామాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ప్రచారం ప్రారంభించారు. ప్రజలతో మమేకమయ్యారు. ప్రతి గడపకు వెళ్లి తాము చేసిన సంక్షేమ



పథకాలు, భవిష్యత్తులో జరుగబోయే మంచిని వివరించారు. సార్వత్రిక ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా, మీ ఇంటి బిడ్డగా ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రజలతో మమేకమవుతూ.. ప్రతి గడపలో సంక్షేమ పథకాల అమలును ఆరా తీస్తూ.. భవిష్యత్తులో జరుగబోయే మంచిని వివరిస్తూ ముందుకు ప్రచారం నిర్వహించారు. మీ రుణం తీర్చుకునే అవకాశం కల్పించాలని కోరారు. జెడ్పీటీసీ డిల్లీ రాణి భాను కుమార్ రెడ్డి,లోకేష్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో రామాపురం నుంచి ప్రారంభమైన భారీ బైక్ ర్యాలీ నాగూరు కాలనీ, కే కే వీ పురం, శెట్టివారి పల్లి మీదుగా నెన్నూరుకు చేరుకుంది. బైక్ ర్యాలీతో యువత కేక పెట్టించారు. దారి పొడవునా జై జగన్, మోహిత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలతో మారుమ్రోగింది. అనంతరం నెన్నూరు బహిరంగ సభలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు హారతులు పట్టి అన్నదమ్ముడి పట్ల అభిమానాన్ని చాటుకున్నారు. అడుగడుగునా నీరాజనాలు పలికారు. నెన్నూరు పంచాయతీలో రూ.6.17 కోట్ల నిధులతో 41 అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు మరింత నమ్మకాన్ని పెంచేలా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో ఉంద న్నారు. ప్రజల్లో సర్వత్రా హర్షం వ్యక్తమవు తోందన్నారు. సంక్షేమ పాలనను కొనసాగిస్తామని అన్ని వర్గాల ప్రజలకు మరోసారి భరోసా ఇచ్చారన్నారు. ఇప్పటికే సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే మన రాష్ట్రం మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా అన్ని వర్గాలకు సుపరిపాలనను అందించే సత్తా కేవలం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డికే ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలు, కార్మికులు, మహిళలు, వృద్ధులు, ఉద్యోగులు, రైతులు తదితరులను ఈ మేనిఫెస్టో సంతృప్తి పరిచేలా ఉందన్నారు. చెప్పాడంటే చేస్తాడంతే.. గత ఎన్నికల ముం దు ఇచ్చిన హామీలలో 99శాతం అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి నిలిచిపోతారని వెల్ల డించారు. ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు కేజీ బంగారం ఇస్తామన్నా నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. అన్ని వర్గాలను సంతృప్తి పరిచేలా వైఎస్సార్సీపీ ప్రణాళిక ఉంటుందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి మీద ప్రజలకు అపారమైన నమ్మకం ఉందన్నారు. ప్రజలకు అండగా ఉంటూ, నిరంతరంగా అందుబాటులో ఉంటూ ప్రజాదరణ కలిగిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి స్ఫూర్తితో నిస్వార్థంగా ప్రజా సేవకు సంకల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి, పుష్పకంత్ రెడ్డి, యశ్వంత్ రెడ్డి, వెంకటేష్, భాస్కర్ యాదవ్, లోకేష్, వైస్ ఎంపీపీ లావణ్య చంద్రబాబు, యోగానంద రెడ్డి, గిరిధర్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

# మీ బిడ్డలా తోడుంటా... ఆదరించండి!

**నిషేధిత జాబితా భూముల సమస్య పరిష్కారానికి కృషి చేస్తా...**

**టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** మీ బిడ్డలా తోడుగా ఉంటానని ఒక్క అవకాశం ఇచ్చి ఆదరించాలని చంద్రగిరి మండలం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని అన్నారు. ఆదివారం తిరుపతి రూరల్ మండలం, శ్రీనివాసపురంలో సర్పంచ్ గణపతి నాయుడు ఆధ్వర్యంలో బహిరంగ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే ఇచ్చిన వాగ్దానాలు ఒక్కటైనా నెరవేర్చారా అని ప్రశ్నించారు. 240, 241, 242 సర్వే నెంబర్లు నిషేధిత జాబితా నుంచి తొలగిస్తామని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. తుమ్మలగుంటలో 32 ఎకరాలు ఆక్రమించి అందులో ఎమ్మెల్యే సతీమణికి 2.5 ఎకరాల మఠం భూమి రిజిస్టర్ చేశారు. మరి శ్రీనివాసపురంలో ఎందుకు నిషేధం కొనసాగుతుందని నిలదీశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఆదరించాలని కోరారు.



# జగన్ మోహన్ రెడ్డి మేనిఫెస్టోకు ఆకర్షితులవుతున్న ప్రజలు

**నవరత్నాలు ప్లస్‌తో సంక్షేమాలకు శ్రీకారం**

**వైసిపి జిల్లా అధ్యక్షులు భరత్**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో పెట్టుకుని మేనిఫెస్టోని తయారు చేశారని, ఈ మేనిఫెస్టోకి ప్రజలందరూ ఆకర్షితులవుతున్నారని వైసీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు భరత్ అన్నారు ఈ మేరకు ఆదివారం చిత్తూరులోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ముఖ్యమంత్రి ప్రకటించిన నవరత్నాల పథకాల్లోని అన్ని అంశాలను నూటికి నూరు శాతం పూర్తి చేసామని దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనతలేదని అది ఒక్క



మాట్లాడుతున్న వైసిపి జిల్లా అధ్యక్షులు భరత్, ఎంపీ రెడ్డప్ప, చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. తాజాగా ముఖ్యమంత్రి విడుదల చేసిన నవరత్నాలు ప్లస్ సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు మహిళలకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కిరణ్ కుమార్ రెడ్డి ఒక ప్రాంతీయ పార్టీ పెట్టి సొంత తమ్ముడిని కూడా గెలిపించుకోలేని వ్యక్తి కిరణ్ కుమార్ రెడ్డి అని , ఆయన తమ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని విమర్శించడం తగదని చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానంద రెడ్డి ప్రశ్నించారు. కిరణ్ కుమార్ రెడ్డికి పెద్దిరెడ్డి రామచంద్ర రెడ్డికి నక్కకు నాగలోకానికి తేడా ఉన్నట్లు ఉందని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు చెప్పేదన్ని అబద్దాలని, సూపర్ సిక్స్ మేనిఫెస్టోని చంద్రబాబు నాయుడు తీసుకొచ్చారని అది సాధ్యం కానిదని విమర్శించారు.. ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప మాట్లాడుతూ పదవి కోసం సోనియా గాంధీ కాళ్లు పట్టుకున్న కిరణ్ కుమార్ రెడ్డి ఇప్పుడు లేనిపోని విధంగా మా మంత్రి పెద్దిరెడ్డి పై విమర్శించడం తగదు అన్నారు. కాళ్లు మొక్కిన వ్యక్తి ఎవరో కాదని అది కిరణ్ కుమార్ రెడ్డి సోనియా గాంధీ కాళ్లు పట్టుకున్న చిత్రాన్ని మీడియా సమావేశంలో ఎంపీ అభ్యర్థి రెడ్డప్ప విడుదల చేశారు. సందర్భంగా ముఖ్యమంత్రి విడుదల చేసిన నవరత్నాలు ప్లస్ కరపత్రాలను నేతలు ఆవిష్కరించారు. ఈ విలేకరుల సమావేశంలో నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్ , రాజేష్ కుమార్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రదాత అభినయ్‌కే మా ఓటు

**ప్రచారంలో భూమనకు భరోసా ఇచ్చిన ప్రజలు**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** ముందు చూపుతో అన్ని వర్గాల ప్రజలు అభీష్టం మేరకు తిరుపతిలో గతంలో ఎన్నలు జరిగిన విధంగా అభివృద్ధి చేసి ప్రజల ప్రజల మన్ననలు పొందుతున్న అభివృద్ధి ప్రదాత భూమన అభినయ్‌కే తమ ఓట్లు అని ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే భూమునకు ప్రజలు భరోసా ఇచ్చారు. ప్రచారంలో భాగంగా ఆదివారం 37వ డివిజన్ 32, 33 పోలింగ్ బూత్‌ల పరిధిలో కార్పొరేటర్ బస్వా గీతా బాల సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో 30వ డివిజన్, 25, 26, 27, 28, 29 పోలింగ్ బూత్‌ల పరిధిలో కార్పొరేటర్ కల్పన యాదవ్ ఆధ్వర్యంలో అలాగే సాయంత్రం 25వ డివిజన్ 67, 91, 92, 93, 94 పోలింగ్ బూత్‌ల పరిధిలో కార్పొరేటర్ కుంట్రపాకం నరసింహాచారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి కరపత్రాలు పంచుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తూ ప్రజలను అభ్యర్థించారు. భూమన కరుణాకర రెడ్డికి ప్రజలు నీరాజనాలు పలికారు. భూమన అభినయ్, గురుమూర్తికే ఓట్లు వేసి గెలిపించు కుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మేయర్ శిరీష నాయకులు దొడ్డారెడ్డి సిద్ధారెడ్డి మల్లం రవిచంద్ర రెడ్డి, కట్టా గోపీ యాదవ్, ఇమ్రాన్ సాహెబ్, బండ్ల చంద్రశేఖర్ రాయల్, బచ్చు పెరుమాళ్, ఎన్వీ సురేష్ రాయల్, మునిరాజా, బాలాజీ, జీవరత్నం రెడ్డి, బస్వా దొరై, బలరాం, మోహన్, బచ్చు ప్రకాష్, గుణ, మురళి, షర్మిల, రోశయ్య, కన్నయ్య, యాదవ కృష్ణ, మురళి యాదవ్,రవిరెడ్డి, వై మోహన్, గుణశేఖర్, రావూస్ రాయల్, గల్లా కవితా రాయల్, లోకి, రఫీ, 25వ డివిజన్‌కు సంబంధించిన వైసిపి నాయకులు సునీల్ చక్రవర్తి, అచ్చుల, దేశమ్మ, లలితమ్మ, లతమ్మ, జ్యోతమ్మ, నాగమున్నెమ్మ, మునీశ్వరమ్మ, లక్ష్మమ్మ, తేజమ్మ, నిర్మలమ్మ ఉమా లక్ష్మణ్ రెడ్డి, నారాయణ, మునికృష్ణ పాల్గొన్నారు.



అభినయను గెలిపించాలని ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

సూర్య
www.suryaa.com


# టీడీపీ కూటమి గెలుపులో యువత కీలక భాధ్యత తీసుకోవాలి

**తెలుగు యువత అధికార ప్రతినిధి నూతలపాటి హరి ప్రసాద్**



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మే 13 జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయడం కోసం బూత్ వారీగా యువత కీలక భూమిక పోషించాలని టీడీపీ యువత తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి నూతలపాటి హరి ప్రసాద్ యువతకు విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ అవకాశం కల్పించడం,మాదక ద్రవ్యాల నిర్మూలన,సంక్షేమము అభివృద్ధి పరుగులు పెట్టాలంటే చంద్రబాబు వల్లే సాధ్యం అన్నారు. యువతను ఆరి ్ధకంగా బలోపేతం చేయడానికి ఉన్న ప్రతి అవకాశంను సద్వినియో గం చేసుకొనే విధంగా ప్రణాళిక రూపొందించడంలో చంద్రబాబు దిట్ట అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు ను చేసుకునేం దుకు సత్యవేడు నియోజకవర్గంలో కోనేటి ఆదిమూలంకు సైకిల్ గుర్తుపై,దేశంలో నరేంద్రమోదీని ప్రధానమంత్రిని చేయడమే చంద్ర్ బాబు లక్ష్యంగా తిరుపతి పార్లమెంట్‌కు వరప్రసాద్ ను కమలం గుర్తుపై ఓటు వేసే విధంగా, ఓటర్లను చైతన్య పరచే విధంగా ప్రతి గ్రామంలో కీలక భూమిక పోషించాలని నూతలపాటి హరి ప్రసాద్ తెలుగు యువతకు,జనసేన యువతకు, బీజేపీ యువతకు విజ్ఞప్తి చేశారు. లక్ష్యం సాధించిన తర్వాత మెగా డిఎస్సి కొఅకు తొలి సంతకం చేసే చంద్రబాబును చూడాలి అన్నారు.

## లారీ బోల్తా డ్రైవర్‌కు గాయాలు

**పెళ్లకూరు. మేజర్‌న్యూస్:** లారీ బోల్తా పడి డ్రైవర్‌కు గాయాలు ఐన ఘటన మండలంలోని చెంబేడు క్రాస్ రోడ్డు వద్ద చోటు చేసుకుంది. శ్రీకాళహస్తి నుంచి నాయుడుపేట వస్తున్న భారీ కంటైనర్ అదుపు తప్పి రోడ్డుకి అడ్డంగా పడిపోయింది. ఈ క్రమంలో రెండు కిలో మీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న పోలీసులు ట్రాఫిక్ని క్లియర్ చేశారు. క్రేన్ల సహాయంతో కంటైనర్ తొలగించారు. ఈ ప్రమాదంలో ప్రాణం నష్టం జరగలేదు.

# పారిశ్రామిక ప్రగతి, అనుకూలతల పట్ల ప్రశంస

**శ్రీసిటీ, మేజర్‌న్యూస్:** జపాన్‌లోని భారత రాయబారి సిబి జార్జ్ ఆదివారం శ్రీసిటీని సందర్శించారు. శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (మార్కెటింగ్) ఆర్. శివశంకర్ ఆయనకు సాదర స్వాగతం పలికి, పారిశ్రామికవాడ ప్రగతి, ప్రత్యేకతలను వివరించారు. శ్రీసిటీ అద్భుతమైన మౌళిక సదుపాయాలు, వ్యాపార అనుకూల వాతావరణం గురించి హైలైట్ చేస్తూ, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా 30 దేశాలకు చెందిన 220 కంపెనీలు ఏర్పాటైనట్లు వెల్లడించారు. ప్రత్యేకించి జపాన్ కంపెనీలు ఎక్కువుగా ఉన్నాయని, భారతదేశంలో రెండవ అతిపెద్ద జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ గా శ్రీసిటీ మారిందన్నారు. 220 మంది జపాన్ ప్రతినిధులు ఇక్కడ నివసిస్తున్నట్లు ఆయన దృష్టికి తెచ్చారు. జపనీస్ పెట్టుబడులను ఆకర్షించడానికి ఆ దేశ సంస్కృతీ సంప్రదాయాలకు ధీటుగా పలు సదుపాయాలను ఇక్కడ కల్పిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ పారిశ్రామిక మౌళిక సదుపాయాలు, సామాజిక వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన సిబి జార్జ్, దేశంలో ఇదొక ప్రధాన వ్యాపార



గమ్యస్థానంగా అభివర్ణించారు. శ్రీసిటీ జపనీస్ ఇండస్ట్రియల్ టౌన్‌షిప్ అభివృద్ధి పట్ల సానుకూలంగా స్పందిస్తూ, ఇక్కడ నివసిస్తున్న జపనీస్ ప్రతినిధులకు ఇది ఎంతో అనుకూలంగా ఉంటుందన్న అభిప్రాయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం ఉన్న అనేక పరిశ్రమలు తమ ప్లాంట్ విస్తరణలకు వెళుతున్నాయని గుర్తించిన ఆయన, వివిధ తయారీ రంగాల కోసం శ్రీసిటీలో నెలకొల్పిన పర్యావరణ వ్యవస్థను ప్రశంసించారు. భారత్‌లో జపాన్ వ్యాపార బంధాన్ని మరింత బలోపేతం చేయడానికి, జపాన్ పెట్టుబడులను ఎక్కువగా ఆకర్షించడానికి తాను ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. జపనీస్ పెట్టుబడిదారులకు శ్రీసిటీ అనుకూలతలను సిఫారసు చేస్తానని చెప్పారు. శ్రీసిటీ ప్రత్యేకతలను తెలియచేసే విధంగా తరచూ శ్రీసిటీ మార్కెటింగ్ బృందాలు జపాన్ ను సందర్శించాలని ఆయన సూచించారు. పర్యటనపై స్పందించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, రాయబారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆయన పరిశీలనలు, సూచనలు, సిఫార్సులు మరిన్ని పెట్టుబడులను ఆకర్షించడంలో శ్రీసిటీకి సహాయపడతాయని అన్నారు. ప్రత్యేకించి జపాన్ నుండి మరిన్ని పెట్టుబడులు వస్తాయన్న ఆశాభావం వ్యక్తం చేశారు. తన పర్యటనలో భాగంగా, శ్రీసిటీ పరిసరాలతో పాటు ప్రముఖ జపనీస్ పరిశ్రమలు పానాసోనిక్, డైకిన్ లను రాయబారి సందర్శించారు. భోజన విరామ సమయంలో శ్రీసిటీలోని అన్ని జపనీస్ కంపెనీల సీఈఓలతో సమావేశమై చర్చలు జరిపారు.

# తమిళనాడుకు తరలుతున్న గ్రానైట్!

**పలమనేరు, మేజర్‌న్యూస్:** రాత్రిపూట పుంగనూరు వైపు నుండి పలమనేరు మీదుగా తమిళనాడు రాష్ట్రంలోకి లాంగ్ వెహికిల్స్ మీద గ్రానైట్ తరలిపోతున్నది. గతంలోఇక్కడసేల్ టాక్స్ఆఫీస్ఉండేది. అదితీసివేయడంతోవ్యాపారస్తులకు మూడు పూలు ఆరు కాయల్లాగా లాభాలు పొందుతున్నారు. ఇటు తమిళనాడుఅటు కర్ణాటక మూడు ప్రాంతాలకు కేంద్ర బిందువు లాగా సేల్ టాక్స్ కార్యాలయంఉండేది. కానీ దానిని తొలగించడంతో వ్యాపారస్తులుసరిహద్దులు దాటి వ్యాపార క్రయవిక్రయాలు చేసుకుంటున్నారు. ప్రభుత్వానికి రావలసినరాబడి అంతా తగ్గిపోతున్నది. ఈ గ్రానైట్ లారీలు రాత్రిపూట పోవడం వలన రోడ్లన్నీ గుంతలమయం ఏర్పడుతున్నది. గ్రానైట్ వాహనంలో మోతాదుకు మించి రాయిని



తరలిస్తున్నారు. గతంలో వాహన తనిఖీ అధికారులు అక్కడక్కడ లారీలు ఆపి రికార్డులు సక్రమంగా లేకపోవడంతో అలాంటి వాహనాలకు జరిమానాలు విధించేవారు. ఆర్ టి ఓ కార్యాలయం కూడా కానీ కేంద్ర ప్రభుత్వ నిబంధనలతో వాటిని కూడా తీసివేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి పలమనేరు ప్రాంతంలో సేల్ టాక్స్ కార్యాల యా న్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే

**మళ్లీ మన జగనన్నను సీఎం చేద్దాం...**

**మోసగాడు చంద్రబాబును ప్రజలు నమ్మరు**

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి**

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** ఆంధ్ర రాష్ట్రంలో పేద ప్రజలను నట్టేట ముంచుతో మోసాలుగా పాల్పడుతున్న చంద్రబాబునాయుడు ప్రజలను నమ్మే పరిస్థితి లేదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు జ్ఞానేందర్ రెడ్డి ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, సత్యవేడు నియోజకవర్గ పరిశీలకులు మహాసముద్రం దయాసాగర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద ప్రజలకు కుల మత వర్గ విభేదాలు లేకుండా పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు తిరిగి కొనసాగాలంటే మళ్లీ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వైయస్ జగన్మోహన్ రెడ్డిని సీఎం చేస్తే ప్రతి కుటుంబానికి తలుపు తట్టి సంక్షేమ పథకాలు అందిస్తారని వారు అన్నారు. ఆదివారం మండలంలోని గొడుగుమానుపల్లి, ఎలుంగుండ్లపల్లి, పులికల్లు, బుడ్డారెడ్డిపల్లి, మాణియానం పల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. గడపగడప ప్రచారంలో ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందని, ఈ ఆదరణ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ప్రతి కుటుంబానికి అందిస్తుండడంతోనే ప్రజల ఆశీర్వాదాలు దీనికి నిదర్శనం అన్నారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కృపా లక్ష్మి ఎంపీ అభ్యర్థి రెడ్డప్పకు ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఖండా మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు.

ఈ కార్య క్రమంలో మహాసముద్రం కిరణ్ కుమార్ రెడ్డి, మండల కన్వీనర్ విజయ్ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కమలాకర్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు మహాసముద్రం సురేష్ రెడ్డి, జడ్పీటీసీ సభ్యుడు దొరస్వామి యాదవ్, సింగల్ విండో అధ్యక్షుడు గోవింద్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు మోహన్, మండల యువత అధ్యక్షుడు లోకేష్ రెడ్డి, సీనియర్ నాయకులు పూర్ణచంద్రారెడ్డి, పులికల్లు బాలాజీ, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, సర్పంచ్ జయ చంద్రారెడ్డి, బలిజిపల్లి నవీన్ కుమార్ రెడ్డి, రవి ఎస్సీ సెల్ దాము, నరసింహారెడ్డి, భూపతి నాయుడు వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి

# ప్రగతి పథంలో పల్లెలు

**జనం గుండెల్లో స్థానమే జగన్ అజెండా**

**తుడా చైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి**

**పనబాకం పంచాయతీలో మన ఊరు - మన మోహిత్**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** చంద్రగిరి నియోజకవర్గంలో పల్లెలు ప్రగతి పథంలో పయనిస్తున్నాయని.. సీఎం జగన్ పాలనలోనే ఇది సాధ్యమైందని తుడా ఛైర్మెన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు. రెండు కళ్లులా అభివృద్ధి, సంక్షేమం అమలు చేశారని కొనియాడారు. జనం గుండెల్లో స్థానమే అజెండాగా సీఎం జగన్ పాలన కొనసాగించారని తెలిపారు. ఆదివారం చంద్రగిరి మండలం పనబాకం పంచాయతీలో మన ఊరు – మన మోహిత్ కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా స్వాగతం పలికారు. నయార పెట్రోల్ బంక్ నుంచి పాకాల వారి పల్లి వరకు యువత ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించి స్వాగతం పలికారు.. మోహిత్ రెడ్డి సైతం బైక్ నడుపుతూ యువతలో ఉత్సాహం నింపారు. ప్రజలు, పార్టీ శ్రేణులు అడుగడుగునా నీరాజనాలు పలికారు. ప్రతి ఇంటా గుమ్మడి కాయలతో హారతులు పట్టారు. అమాసవారి పల్లి, రవణప్పగారి పల్లి, అంబేద్కర్ కాలనీ, బోడి గుట్టవారి పల్లి, తురుపల్లి, పనపాకం పేటలో ఇంటింటికీ పర్యటించిన చెవిరెడ్డి మోహిత్ రెడ్డి కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఎన్నికల ప్రచారంతో పంచాయతీలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రసంగించారు. గడిచిన ఐదేళ్ల వైసిపి పాలనలో రూ. 11 కోట్ల నిధులతో పంచాయతీలో వాటర్ ప్లాంట్ లు, సచివాలయం భవనం, సిసి రోడ్లు, కాలువలు తదితర అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఇటువంటి అభివృద్ధి గత 40 సంవత్సరాల కాలంలో జరగలేదన్నారు. అభివృద్ధి పనులు చేపట్టడం నిరంతర ప్రక్రియగా పేర్కొన్నారు. అభివృద్ధిని కొనసాగిస్తామని తెలిపారు. 25 సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికి రూ. 3 లక్షల మేర లబ్ధి చేకూరుతుందన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల హామీలు నెరవేర్చక ప్రజలను మోసగించారని ఆరోపించారు. సీఎం జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో ప్రజల



విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. అమ్మ ఒడి, రైతు భరోసా పెంపు వంటి పథకాలు కూర్పుతో కూడిన మేనిఫెస్టో ప్రజలకు ఆకర్షణీయంగా నిలిచిందన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరినీ కుటుంబ సభ్యులుగా భావించి కష్టం లోనూ, ఆపదలోనూ అండగా నిలిచామన్నారు. ఇకపై కూడా అందుబాటులో ఉంటామని స్పష్టం చేశారు. పండుగల సమయంలో ప్రజలతో సంతోషం పంచుకోవాలని కానుకలను అధిస్తుండటం ఆనవాయితీగా చేసుకున్నామని తెలిపారు. నూతన వధూవరులకు పెళ్లి కానుక అందజేస్తున్నట్లు వెల్లడించారు. ప్రజల్లో నిరంతరంగా ఉంటూ.. ఆపదల్లో.. పండుగల్లోనూ అందరికీ అండగా నిలవడం మా కుటుంబ నేపథ్యం.. నన్ను మీ బిడ్డగా భావించి ఆశీర్వదించి, ఆదరించాలని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను విన్నవించారు. పంచాయతీలో హైస్కూల్ స్థాయిని జూనియర్ కాలేజ్ కు పెంపు ఘనత ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి దక్కుతుందన్నారు. ఇకపై విద్యార్థులు ఇంటర్ ఇక్కడే చదివే అవకాశం ఉందన్నారు. తిరుపతి రూరల్ లో స్కిల్ డెవలప్ మెంట్ సంస్థ ఏర్పాటు జరుగనుందన్నారు. దీని ద్వారా యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. రాజకీయాల్లో ఉన్నంత కాలం నా సంపాదనలో 70 శాతం నిధులు ప్రజల కోసం ఖర్చు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో మండల అధ్యక్షులు మస్తాన్, ఐతేపల్లి సింగిల్ విండో ఛైర్మెన్ వరలక్ష్మీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ సి. హెచ్. రెడ్డప్ప, పార్టీ వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వర రావు, పి. చెంగల్ రాయులు, ఎంపీటీసీ వెంకటరత్నం, మనియాదవ్, మహిళా అధ్యక్షురాలు సుభాషిణి, ఎస్సీ సెల్ నాయకుడు మాతయ్య, అజయ్, డివిజన్ పార్టీ అధ్యక్షులు దేవానంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన దుర్యోధన వద



దుర్యోధనుడు, భీముడు వేషణదారులు తల పడుతున్న దృశ్యం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమలయ్య పల్లి పంచాయతీ మొరవ మహాభారతం ఉత్సవాల్లో భాగంగా ఆదివారం దుర్యోధన వద కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గంగమడుగులో దాగివున్న దుర్యోధనుని భీముడు లాక్కొని వచ్చిన సన్నివేశం పలు వురుని ఆకట్టుకుంది. దుర్యోధన వద కార్యక్రమంలో దుర్యోధనుని ప్రతిమను అలంకరించారు. భీముడి వేషధారుడు దుర్యోధనుని లాక్కొని వచ్చి దుర్యోధనుని ప్రతిమ వద్ద నిలబెట్టాడు. భీముడు, దుర్యోధనుడు తలపడే దృశ్యాలు కళ్లకు కట్టినట్లు కనబడడంతో పలువురు ఆ ఘట్టాన్ని తిలకించి పులకరించిపోయారు. దు ర్యోధనుని వద అనంతరం దుర్యో ధనుని ప్రతిమ వద్ద ఉన్న మట్టి కోసం జనం ఎగబడ్డారు. మట్టిని తమ ఇళ్లల్లో దాచుకుంటే అష్ట ఐశ్వ ర్యాలు కలుగుతాయి అన్న నమ్మ కంతో మట్టిని తీసుకెళ్లారు. ఆలయ కార్యనిర్వాహకులు ఏర్పాట్లను పర్య వేక్షించారు.



## శ్రీవారి సేవలో మాజీ ఎంపీ, నటి జయప్రద

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని మాజీ ఎంపీ, నటి జయప్రద దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు పట్టువస్త్రంతో సత్కరించి శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయం వెలుపల మాజీ ఎంపీ., నటి జయప్రద మీడియాతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌ను సస్యశ్యా మలంగా బంగారు ఆంధ్రప్రదేశ్ గా కావాలని కోరుకున్నానన్నారు. ఏపీ బీజేఓ అధ్యక్షురాలు పురదేశ్వరి పిలిస్తే ప్రచారానికి వస్తానని తెలిపారు.

## చర్మవ్యాధులకు సరికొత్త చికిత్సలతో పురోగతి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** చర్మ శాస్త్రంలో సోరియాసిస్, తామర, మొటిమలు వంటి చర్మ వ్యాధులకు కొత్త చికిత్సలతో సహా వివిధ వ్యాధులకు గణనీయమైన పురోగతి సాధించామని ఎస్‌వి వైద్య కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ చంద్రశేఖరన్ తెలిపారు. నిరంతర వైద్య విద్యలో భాగంగా ఆదివారం ఎస్ వి వైద్య కళాశాలలో చర్మ, సుఖ వ్యాధుల ప్రాంతీయ వైద్య విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎస్వీ వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ప్రారంభించారు. ఇందులో రాయలసీమ పరిధిలోని 10 వైద్య కళాశాలలకు చెందిన 100-125 మంది చర్మ వ్యాధి విభాగ పీజీ వైద్య విద్యార్థులు, అధ్యాపకులు హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సురక్షితమైన లైంగిక అభ్యాసాలను ప్రోత్సహించడానికి ఎస్.టి.డి ల వ్యాప్తిని తగ్గించడానికి విద్య అవగాహన ప్రచారాలపై ఎక్కువ ప్రాధాన్యత ఉందన్నారు. ఇందులో డాక్టరు వైయస్ ఆర్ యూనివర్సిటీ, ఏ పీ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు గా ప్రొఫెసర్ చిన్న పిల్లల విభాగం డాక్టర్ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్మ వ్యాధుల నూతన చికిత్స విధానాలను విద్యార్థులకు బోధించి విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీవీఎల్ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసులు, డాక్టర్ పెంచలయ్య, డాక్టర్ కిషోర్ కుమార్, డాక్టర్ హర్ష వర్ధన్, డాక్టర్ సుమలత, డాక్టర్ రూహి నాజీనీన్ బోధించారు, చర్మ వ్యాధి విభాగ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీదేవి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉష, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ శ్రీలక్ష్మి, డాక్టర్ భాను ప్రకాష్, సీనియర్ రెసిడెంట్ డాక్టర్ రాజేశ్వరి, ఎస్వీ వైద్య కళాశాల పి.ఆర్. ఓ.వీరికిరణ్ పాల్గొన్నారు.

## మాంబేడు పంచాయతీలో థామస్‌కు బ్రహ్మ రథం పడుతున్న ప్రజలు



మాంబేడు పంచాయితీలో థామస్ కు బ్రహ్మరథం

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ వి.ఎం థామస్ కు మాంబేడు పంచా యతీలో ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఆది వారం ఎన్నికల ప్రచారాన్ని థామస్ మాంబేడు పంచాయతీ నుండి ప్రారం భించారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి థామస్ మాట్లాడుతూ ప్రజలు ఏకతాటిపై నిలబడి సైకిల్ గుర్తుకు ఓట్లు వేసి ఆఖండ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు. నియోజక వర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని ఆయన అన్నారు. ప్రచార కార్యక్రమం పండుగ వాతావరణంలో జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో అభ్యర్థికి ప్రజలు హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన మురళి, ఎన్నారై కోఆర్డినేటర్ గురుసాల కిషన్ చంద్, నాయకులు నరసింహ యాదవ్, మోహన్ యాదవ్, చెంగల్రాయిరెడ్డి, విశ్వనాథం యాదవ్, సురేష్, గిరి కుమార్, ఉదయ్, అనిల్, గంగయ్య రాయల్, శివరాం యాదవ్ కవితలు పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం! జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేద్దాం!

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం జగన్ మోహన్ రెడ్డిని సీఎంను చేద్దాం అని గంగాధర్ నెల్లూ రు నియోజకవర్గం వైయస్సా ర్ పార్టీ అభ్యర్థి కృపా లక్ష్మి సోదరి ప్రదీప్ గాంధీ అ న్నారు. కార్వేటినగరం మేజర్ పంచాయతీ గాజులుకండిగ, బంద్రేవు, శుద్ధగుంట గ్రామాలలో ఎన్నికల ప్రచారం ఆమె ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి కృపా లక్ష్మి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కరపత్రాలు ఇచ్చి ప్రజలను కోరింది. మాట్లాడుతు 40 సంవత్సరాల్లో జరగని అభివృద్ధి ఐదు సంవత్సరాల్లో వైసిపి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే వైసిపి ప్రభుత్వాన్ని ప్రతి ఒక్కరు ఆదరించి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసే బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు, ఎంపీపీ లతా బాలాజీ, స్థానిక సర్పంచ్ ధనంజియ వర్మ, ఎస్ఆర్ పురం మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గోపి, సింగిల్ విండో అధ్యక్షులు లోకనాథ్ రెడ్డి, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే సుపరిపాలన వైకాపాకే సాధ్యం

- ఉదయించే సూర్యుడు జగన్మోహన్ రెడ్డి ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి
- సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేయండి గూడూరు వైకాపా అభ్యర్థి మేరుగ మురళీధర్



**చిట్టమూరు మేజర్‌న్యూస్:** ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, పేదింటి భవిష్యత్తును మరింత గొప్పగా మార్చే సుపరిపాలన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో వైకాపాకే సాధ్యమని ఆ పార్టీ గూడూరు అభ్యర్థి మేరీగా మురళీధర్ పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మొలకలపూడి, చిల్లమూరు, నార్తు వరుత్తూరు, తాడిమడు, కోగిలి, బురదగాలి కుమ్మరపాలెం పంచాయతీలలో స్థానిక నాయకులతో కలిసి, మండల కన్వీనర్ సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో సుడిగాలి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మాట్లాడుతూ వ్యక్తిగత, స్వార్ధ ప్రయోజనాల కోసం జెండాలు కలుపుకుని కుట్రలకు తెర లేపిన పార్టీల అజెండా, పోకడలను ప్రతి ఒక్కరూ గమనించాల్సిన అవసరం ఉందన్నారు. జనం గుండెల్లో గుడి కట్టుకోవడమే అజెండాగా మార్చుకుని అభివృద్ధి, సంక్షేమాన్ని పార్టీలకతీతంగా అర్హతే ప్రామాణికంగా పథకాలను అందించిన మనసున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డిని ఆదరించి, ఆశీర్వదించాలన్నారు. గూడూరు నియోజక వర్గంలో రాజకీయ కాంట్రాక్టర్ గా వ్యవహరిస్తున్న వారికి



బుద్ధి చెప్పి,పార్టీని నమ్ముకుని, రాజకీయ వ్యవసాయం చేస్తున్న తనను ఆశీర్వదించాలని, అందరికీ అందుబాటులో, పేదలకు అండగా, అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో మే 13న అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై ముద్రించి అఖండ విజయం చేకూర్చాలని అభ్యర్థించారు. పేదలందరికీ అండగా ఉన్న వైకాపా ప్రభుత్వంపై అందరి ఆశీర్వాదాలుండాలన్నారు. ప్రతి గ్రామంలో అడుగ డుగునా జననీరాజనాలు పలికారు. స్థానిక నాయకుల ఆధ్వర్యంలో పూల వర్షం కురిపిస్తూ, పూలమాలలు, శాలువా లతో సత్కరించి, తప్పెట్లు, తాళాలతో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి స్వాగతం పలికారు. నాయకులు, కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో ఫ్యాను గుర్తుకే మన ఓటు, మేరుగ మురళీధర్ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలతో హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో చెంగాలమ్మ ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, చింతంరెడ్డి కృష్ణమోహన్ రెడ్డి, తిరుపతి జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్, వైఎస్సార్సీపీ నాయకులు గొట్టికాటి రవీంద్రారెడ్డి, చెన్నారెడ్డి బాబురెడ్డి, సోమరాజుపల్లి రాఘవేంద్రరావు,దువ్వూరు శేషురెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ మస్తాన్ సాహెబ్, మేరిగల మధుసూదన్ యాదవ్, మహేంద్ర, సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మహిళా నేత చక్రాల ఉష రాజీనామా

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు చక్రాలు ఉష తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం తన స్వగృహంలో పత్రికా విలేకర్ల సమక్షంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట పర్యటనకు విచ్చేస్తున్న హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటనకు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి నుండి ఎలాంటి ఆహ్వానం లేకపోవడం. గత ఐదు సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేశానని. ఏ కార్యక్రమానికి నాకు ఆహ్వానం ఉండదని తెలిపారు. అయితే సుధీర్ రెడ్డి నన్ను. నా కుటుంబాన్ని అనేక విధాలుగా అవమానించారని ఇబ్బందులు పెట్టారని తెలిపారు. ఒక మహిళ నేతగా బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఒక నియంత వద్ద పనిచేయలేకపోతున్నాను అని, లోకేష్



అంతటి వారే నాకు ఇంతటి పదవి ఇచ్చారని కమిట్మెంట్ తో పార్టీకి పని చేస్తూ ఉంటే సుధీర్ రెడ్డి ఓర్వలేక సుధీర్ రెడ్డి తననుపనిచేయనీయడం లేదన్నారు. టిక్కెట్ వచ్చిన తర్వాత జనసేన, బిజెపి వారిని కలుపుకుని పోవాలని చంద్రబాబు నాయుడు సూచించినా తనను హేళనాగా, బానిసలా చూస్తూ వున్నానని చెప్పారు. టిడిపిలో ఎక్కడ పనిచేయనీయలేదు అన్నారు. అందుకని తెలుగుదేశం పార్టీలో స్థానిక ఎమ్మెల్యే అభ్యర్థి సుధీర్ రెడ్డి మహిళలకు సరైన స్థానం కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల తాను తెలుగుదేశం పార్టీకి రాజీనామా చేస్తూవున్నానని తెలిపారు. అందువల్ల టిడిపి అధినేత నారాచంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, అచ్చేంనాయుడులు తనను క్షమించాలని కోరారు. తదుపరి తన రాజకీయ భవిష్యత్తుపై కార్యాచరణ రూపొందిస్తామని, ఏ రాజకీయ పార్టీలోకి వెళ్ళేది. తర్వాత తెలియజేస్తాను తెలిపారు.

## రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఒక్క అవకాశం ఇవ్వండి

- ఎమ్మెల్యే అభ్యర్థి థామస్ సతీమణి శాంతి రెడ్డి

**ఎస్ఆర్ పురం మేజర్ న్యూస్:** రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి తన భర్త తామస్ కి ఒక అవకాశం ఇవ్వండి అని థామస్ సతీమణి శాంతి రెడ్డి కోరారు ఆదివారం ఎస్ఆర్ పురం మండలం వివి పురం పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె ప్రతి ఒక్క ఓటర్ దగ్గరికి వెళ్లి ఎంపీ అభ్యర్థికి ఒక ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి కి ఒక ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి గెలిపిస్తే నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకొచ్చి తద్వారా ఉపాధి అవకాశాలు కల్పించి జీడి నెల్లూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు రాజన్ మండల పార్టీ అధ్యక్షుడు జయశంకర్ నాయుడు సిద్దయ్య శెట్టి సూరి రెడ్డి వరద రాజులు నిరంజన్ రెడ్డి హేమాద్రి యాదవ్ గురునాథం కుమార్ టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## బీజేపీ ఆత్మీయ సమావేశం

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** నగరంలో భారతీయ జనతా పార్టీ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించుకోబడినది. సమావేశం యొక్క ప్రధాన ఉద్దేశం మే 13 వ తేదీన జరగబోవు ఎన్నికలకు సంస్థాగతంగా ఏ విధంగా సిద్ధమవ్వాలి అనే విషయమై ప్రణాళికలను తయారు చేయడానికి, పోల్ మేనేజ్మెంట్ ఏ విధంగా నిర్వహించాలని చర్చించారు. కానీ వైఎస్ఆర్ సిపి సంబంధించిన వ్యక్తులు దీనిని వక్రీకరించి, వారికి ఇష్టం వచ్చినట్లు వారి పేపర్లలో రాశారు. కానీ ఎన్డీఏ కూటమి అభ్యర్థి డాక్టర్ వీఎం థామస్ విజయం, నామినేషన్ రోజే నిర్ధారించబడినది. దీనిని జీర్ణించుకోలేక డాక్టర్ థామస్ నామినేషన్ కార్యక్రమాన్ని చూసి భయపడిన ప్రస్తుత అధికార పార్టీ వైఎస్ఆర్సిపి విలేకరులు వక్రీకరించి కొన్ని పనికిమాలిన కూతలు రాశారు. దీనిపై మా అధిష్టానం చట్టపరంగా చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నది. భారతీయ జనతా పార్టీ కానీ, జనసేన పార్టీ కానీ సైకిల్ ని అగౌరవపరచరు. సైకిల్ దిగరు. ఈరోజు కూడా మా మూడు పార్టీలు నియోజకవర్గం లో పూర్తి స్థాయిలో ప్రచారంలో ఉన్నాం. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల విజయం ఆంధ్రప్రదేశ్ లో తథ్యం, దీనిని ఆపడం ఎవరికీ సాధ్యం కాదు. ఎన్డీఏ కూటమి ద్వారా ఆంధ్ర రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు సీఎం గాను, కేంద్రంలో ముచ్చటగా మూడోసారి నరేంద్ర మోదీ పిఎంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం నూటికి నూరు శాతం నిజం, ఇది జగమెరిగిన సత్యం. ఈ కార్యక్రమంలో బిజెపి జనసేన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి ప్రత్యేక హెూదా తెస్తాం : కాంగ్రెస్

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకొస్తే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తే నియోజక వర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ సమస్య తీరుస్తామని కాంగ్రెస్ పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభ్యర్థి రమేష్ కు మార్ అన్నారు. పర్వేట్ నగర్ మండలం ఆ న్నూరు పంచాయతీలో కాంగ్రెస్ పార్టీ ఎన్ని కల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా కార్యకర్తలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇండ్లు లేని వారికి ఐదు లక్షలతో పక్కా గృహాలు నిర్మిస్తామన్నారు. ఉపాధి కూలీలకు రోజుకు 400 రూపాయలు అందిస్తామన్నారు. ఎల్కేజీ నుంచి పీజీ వరకు ప్రతి ఒక్కరికి ఉచిత విద్య అందిస్తామన్నారు. రైతులకు పండించిన పంటలో 50% గిట్టుబాటు ధర కల్పిస్తామ న్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని కార్య కర్త లకు నాయకులకు సూచించారు. ఈ కార్య క్రమంలో పార్టీ నాయకులు పోచారెడ్డి శివా రెడ్డి, యుగంధర్ రాజు, చిరంజీవి రెడ్డి, పలు వురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్య కర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుంచి వేణుగోపాల స్వామి ఆలయంలో వసంతోత్సవాలు

**కార్వేటి నగరం, మేజర్ న్యూస్:** కార్వేటి నగరంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో నేటి నుంచి మూడు రోజులపాటు ఆలయంలో బసవంత ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారి సురేష్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 29న సోమవారం ఆలయంలో మధ్యాహ్నం 2. 30 గంటల నుంచి3. 30 గంటల మధ్యలో స్నాపన తిరుమంజనం, 4.30 నుండి 5:30 వరకు ఆస్థానం, 5.30 నుండి 7:30 తిరు వీధి ఉత్సవం జరుగుతుంది. 30న వేణు గోపాల స్వామి వారికి 2. 30 నుంచి 3.30 మధ్యలో స్నాప న తిరుమంజనం, 4 30 నుంచి 5:30 వరకు ఆస్థానం, 5:30 నుంచి 7:30 మధ్యలో తిరువీధి ఉత్సవం జరుగుతుంది. మే 1న బుధవారం శ్రీ వేణుగోపాల్ స్వామి, మరియు కోదండ రామస్వామి వారికి 2 30 నుంచి 3 30 మధ్యలో స్నాపన తిరుమంజనం, 4 30 నుంచి 5:30 వరకు ఆస్థానం, 5:30 నుంచి 7:30 వరకు తిరువి వీధి ఉత్సవం జరుగుతుందని భక్తులు వసంతోత్సవానికి కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మనిషితత్వాన్ని, జీవిత వాస్తవాన్ని చూపించేదే మువ్వా కవిత్వం

**- వైభవంగా అనితరుడు పుస్తక పరిచయ సభ**
**- ఈ కాలపు అద్భుతమైన కవి మువ్వా శ్రీనివాసరావు**
**- తెలుగు సాహిత్యంలో అద్భుతమైన కవిత్వం మువ్వా శ్రీనివాసరావు**



**పలమనేరు, మేజర్న్యూస్:** స్థానిక కళా మందిరంలో అనితరుడు పుస్తక పరిచయ సభ సాహిత్య కార్యక్రమం జొన్నవిత్తుల శ్రీ రామ చంద్రమూర్తి అధ్యక్షతన జరిగింది. ద్రవిడ విశ్వవిద్యాలయ ఆచార్యులు, ప్రముఖ సాహిత్య విమర్శకులు బి.తిరుపతి రావు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఖమ్మంకు చెందిన కవి మువ్వా శ్రీనివాసరావు కవిత్వం పై వచ్చిన సాహిత్య విమర్శా వ్యాసాల సంకలనం "అనితరుడు" పుస్తక పరిచయ సభలో పలువురు కవులు రచయితలు విమర్శకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సాహిత్య విమర్శకులు డాక్టర్ కవిత శ్రీ, కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కార గ్రహీత పల్లిపట్టు నాగరాజు, ప్రముఖ కవులు, రచయితలు, డి.కుమార స్వామి రెడ్డి, ఇందుమౌళి, డాక్టర్ నెమిలేటి కిట్టన్న, దోర్నాదుల సిధార్థ, డాక్టర్ నగరం వినోద్, యుగంధర్ ,గిరిధర మూర్తి, టి.యస్.ఏ. కృష్ణమూర్తి, కట్టమంచి కృష్ణవేణి, డా.మల్లిచెట్ల దేవేంద్ర పి. తులసి నాదం నాయుడు,మురళి, పలమనేరు రచయితల సంఘం అధ్యక్షుడు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# దళిత ద్రోహి జగన్ పేదలకు ఉన్నత, విదేశీ విద్య దూరం

**- హైకోర్టు న్యాయవాది మహేశ్వరరావు**



సమావేశంలో మాట్లాడుతున్న హైకోర్టు న్యాయవాది

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** దళితులను అన్నివిధాలా అణగదొక్కిన ద్రోహి రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్ అని సమతా సైనిక్ దళ్ రాష్ట్ర అధ్య క్షుడు, ప్రముఖ హైకోర్టు న్యాయవాది పాలేటి మహే శ్వరరావు విమ ర్శించారు. ఆదివారం ఆయన శ్రీకాళ హస్తిలో నిర్వహించిన విలేకరుల సమా వేశంలో మాట్లాడారు. అధికారంలోకి వచ్చాక నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలంటూ కపట ప్రేమ చూపిన జగన్ వారి జీవితాలను ప్రణాళికాబద్ధంగా నిర్వీర్యం చేశాడంటూ మండిపడ్డారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీలు దశబ్దాలుగా విద్యపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపా రు. సీఎం జగన్ లాగా లక్షల కోట్ల అక్రమ ధనం, వేలాది ఎకరాల ల్యాండ్ బ్యాంకులు పేదల చేతుల్లో లేవనీ, కేవలం విద్యా పథకాలతో ఉన్నత చదువులు చదివి కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలి యజేశారు. అయితే జగన్ సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఉన్నత విద్యను, విదేశీ విద్యను దూరం చేశాడని ధ్వజమెత్తారు. ఒక్క జీవోతో లక్షా 40 వేల మంది పేదలను బెస్ట్ అవైలబుల్ స్కూళ్ళనుంచి తీసేసి రోడ్డున పడేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంబేద్కర్ విదేశీ విద్యా పథకాన్ని తీసేసి జగనన్న విదేశీ విద్యా పథకం పేరుతో అర్హులకు బదులు అనర్హులను అందలమెక్కించాడంటూ దుయ్యబట్టారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో సీట్లను మెరిట్, రిజర్వేషన్ల ప్రాతిపదికన కాకుండా సగం సీట్లను అమ్ముకునే విధంగా జగన్ జీవో తీసుకొచ్చి పేదలకు అన్యాయం చేశాడని మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీల ఫీజు రియంబర్స్మెంట్ లు, స్కాలర్షిప్లు, పదోన్నతుల్లో కూడా కోత పెట్టిన ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీలకు భూములు స్థలాలు కూడా ఉండకూడదనే దురుద్దేశంతో రాష్ట్రవ్యాప్తంగా లక్షా 47 వేల ఎకరాల భూములను జగనన్న కాలనీల పేరిట బలవంతంగా లాక్కొని నయా పైసా కూడా పరిహారం జగన్ చెల్లించలేదని వాపోయారు. దళితులను సామాజికంగా, ఆర్థికంగా బతకనీయని జగన్ చివరికి మనిషిగా కూడా బతకకూడదనే కక్ష్యతో దళితుడిని హత్య చేసిన ఎమ్మెల్సీ అనంతబాబు లాంటి వారిని వెనకేసుకు రావడం ఆయన కుటిల నీతికి నిదర్శనమని ధ్వజమెత్తారు. దళితులను హత్య చేసిన వారిని, దళితులకు శిరోమండనం చేసిన వారికి జగన్ ఎన్నికల్లో సీట్లు కేటాయించడం నిజంగా సిగ్గుచేటని విమర్శించారు. జగన్ ఎస్సీ, ఎస్టీ, బీసీలపై సాగించిన అరాచకాలను ఎండగడుతూ సమతా సైనిక్ దళ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పర్యటనలు చేస్తున్నామని వివరించారు. సమతా సైనిక్ దళ్ రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావు, రెడ్డప్ప, ఎస్ రాము, వేద ముత్తు, న్యాయవాది పులి పుష్పలత, అల్లం మణి తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరులో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డి ఇంటింటి ప్రచారం

**కల్లూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు నియో జకవర్గం తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ, భార తీయ జనతాపార్టీ ఉమ్మడి అభ్య ర్థి చల్లా రామచంద్రా రెడ్డి ఆదివారము క ల్లూరు పట్టణ పరిధిలోని ఇంటింటి ప్రచా రాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఎన్నికల హామీల కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేస్తూ త్వరలో జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ప్రజలను కోరారు. పులిచెర్ల మండలంలోని నాయకులు కార్య కర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి టి డిపి అభ్యర్థి చల్లా బాబు రెడ్డిని గజ మా లతో సత్కరించడం జరిగింది. తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే నియోజక వర్గంలోని ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చే యడం జరుగుతుందని. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన ఎన్నికల హామీలను నెరవేర్చ బాధ్యత టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తీసుకోవడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా టిడిపి మేనిఫె స్టోను రూ పొందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్ర మంలో మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు రామనాథం నాయుడు, కృష్ణమ నా యుడు, ధనంజయ నాయుడు, మోహన్ దాస్, వెంకట దాసరపల్లి భాస్కర్ భారీ ఎ త్తున తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయ కులు ,అభిమానులు పాల్గొన్నారు.




రక్తదానం ఇస్తున్న ఆర్డీవో
శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్

## రక్తదానం చేద్దాం ప్రాణాలు కాపాడుదాం

**ఆర్డీఓ రవి శంకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు**

**శ్రీ కాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో ఈరోజు రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథులుగా శ్రీకాళహస్తి ఆర్డిఓ రవి శంకర్ రెడ్డి మరియు శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి రక్తదానం చేశారు. అదేవిధంగా వేసవికాలం ఎండలు అధికంగా ఉండడంతో యువతరం సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం కూడా ఏర్పాటు చేశారు. అనంతరం యువతరం సేవా సమితి కార్యనిర్వహకులు యువతరం కిషోర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు ఎక్కువ అవుతుండడంతో రక్తదానం చేసే దాతలు ముందుకు రాకపోవడం చేత తిరుపతి రుయా హాస్పిటల్ నందు రక్త నిధి నందు అందుబాటులో రక్తం తక్కువ అవడంతో రక్తం కావాల్సిన వారు నానా ఇబ్బందులకు గురవు తున్నారని తెలియజేయడంతో శ్రీకాళహస్తి పట్టణంలో రక్తదానం శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అధిక ఉష్ణోగ్రత ఉన్నప్పటికీ రక్తదాతలు అధిక సంఖ్యలో విచ్చేసి రక్తదానం చేయడానికి ముందుకు రావడం చాలా ఆనం దంగా ఉందని రక్తదానం చేయడం వల్ల ప్రాణాల్ని కాపాడిన వాళ్ళు అవుతామని కావున ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువతరం సేవా సమితి సభ్యులు రమేష్, శివ, వినోద్, జయ, జయశంకర్, మునస్వామి, చిరంజీవి, చంద్రబాబు, జయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సమ్మర్ క్యాంప్ ప్రారంభం

**తిరుపతి రెవెన్యూ, మేజర్న్యూస్:** వేమన విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఏప్రిల్ 28 నుంచి జూన్ 2 వరకు 35 రోజులపాటు పిల్లలకు వేసవి సెలవుల్లో ఆటపాటమాట సమ్మర్ క్యాంపును తిరుపతి జిల్లా డివైఈవో బాలాజీ ప్రారంభించారు. ఈ సభకు టెంకాయల దామోదరం అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతి జిల్లా డివైఈవో బాలాజీ మాట్లాడుతూ పిల్లలకు ఈ సెలవు రోజుల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆటపాట మాట కార్యక్రమాలు ఫన్ విత్ మ్యాథ్స్, తెలుగు, ఇంగ్లీష్, చదవడం, రాయడం, గుండ్రటి చేతిరాత, మ్యాజిక్,చెస్, చిత్రలేఖనం, కథల చెప్పడం, దేశభక్తి గీతాల తో డ్యాన్స్ ల శిక్షణ లాంటి కార్యక్రమాలు రూపొందించి నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు. నిరంత రం మనిషి పనిలో ఉంటేనే ఎదుగుదల ఉంటుందన్నారు. పిల్లలు సెలవుల్లో సెల్ ఫోన్ కు దూరంగా ఉంటూ, సెలవులను బాగా గడపాలని సూచించారు. ప్రముఖ గణితవదాని అరుణ శివప్రసాద్ మ్యాథ్స్ లో ఉన్న భయాలను పోగొట్టి ఆసక్తి పెరిగేలా పిల్లలతో ముచ్చటించా రు. పిల్లలకు అవసరం అయిన నోట్ బుక్స్,చెస్ బోర్డులను సంస్థ మణికంత వారి బృందం అందించారు. ఈ కార్యక్రమంలో వేమన విజ్ఞానకేంద్రం కార్యదర్శి మల్లారపు నాగార్జున, నడ్డినారాయణ, సుంకర రెడ్డెప్ప,ముని లక్ష్మీ, పద్మజ, గురునాదం, ముఖేష్, డ్యాన్స్ మాస్టర్ బాలసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఏప్రిల్ మాసంలోని సామాజిక భద్రత పింఛన్లు

# మే నెలలో పంపిణీ

- బ్యాంకు అకౌంట్ ఉన్నవారికి నేరుగా ఖాతాల్లో జమ
- బ్యాంకు ఖాతా లేని వారికి, డిబిటి ఫెయిల్ అయిన వారికి
- గ్రామ వార్డు సచివాలయం అధికారులచే వారి ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ
- సామాజిక భద్రత పెన్షన్ల కొరకు ఎవరూ సచివాలయానికి రావాల్సిన అవసరం లేదు
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఏప్రిల్ మాసానికి సంబంధించిన సామాజిక భద్రత పింఛన్లు మే నెలలో పంపిణీ చేయునని రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు బ్యాంకు అకౌంట్ ఉన్నవారికి వారి ఖాతాలోకి నేరుగా మే ఒకటో తారీఖున జమ చేయడం జరుగుతుందని, బ్యాంకు ఖాతా లేని వారికి, డిబిటి ఫెయిల్ అయిన వారికి వారి ఇంటి వద్దకే గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా మే ఒకటో తేదీ నుండి పంపిణీ చేయడం జరుగుతుందని, ఎవ్వరూ సచివాలయానికి పింఛన్ల కొరకు వ్యయ ప్రయాసలకోర్చి రావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఆదివారం తెలిపారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. అలాగే బ్యాంక్ అకౌంట్ లేని వారి కొరకు, డిబిటి ట్రాన్సక్షన్ ఫెయిల్ అయిన వారి కొరకు సంబంధిత ఎంపిడిఓ లు, మునిసిపల్ కమిషనర్లు సదరు బ్యాంకుల నుండి పెన్షన్ నగదును ఈ నెల ఏప్రిల్ 30 తేదీననే విత్ డ్రా చేసి సిద్ధంగా అందుబాటులో ఉంచుకుని నిబంధనల మేరకు పంపిణీకి చర్యలు చేపట్టాలని సూచించారు.మే నెల ఒకటో తేదీ నుండి మూడు తారీఖు సాయంత్రం లోపు మే నెలకు అందాల్సిన పెన్షన్ల పంపిణీ పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 100% పింఛన్ల పంపిణీ మూడు రోజుల్లోపు పూర్తి చేస్తామని వారు స్పష్టం చేశారు.

## ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన

ఉద్యోగం నుంచి బోర్ ఆపరేటర్ తొలగింపు

**చిత్తూరు కార్పొరేషన్ మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రవర్తనా నియమావళికి విరుద్ధంగా రాజకీయ పార్టీ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న 9వ వార్డ్ బోర్ ఆపరేటర్ ఎ. ప్రేమ కుమారిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ ఉత్తర్వులు జారీ చేశారు. 9వ వార్డు బోర్ ఆపరేటర్గా విధులు నిర్వహిస్తున్న ఎ. ప్రేమ కుమారి రాజకీయ పార్టీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదుపై మున్సిపల్ ఇంజనీర్, ఎంసీసీ టీం క్షేత్రస్థాయి విచారణ జరిపి నివేదికను అందించారు. నివేదికల ఆధారంగా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జేసీ పి. శ్రీనివాసులు వారి ఆదేశాల మేరకు సదరు బోర్ ఆపరేటరును ఉద్యోగం నుంచి తొలగిస్తూ ఏఆర్వో, కమిషనర్ డా. జె అరుణ ఉత్తర్వులు జారీ చేశారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున నగరపాలక పరిధిలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ప్రవర్తనా నియమావళికి లోబడి నడుచుకోవాలని, నిబంధనలు మీరి ప్రవర్తిస్తే ఎంసీసీ ప్రకారం చర్యలు తీవ్రంగా ఉంటాయని కమిషనర్ హెచ్చరించారు.

# వైకాపాకి కొమ్ము కాస్తున్న ప్రభుత్వ అధికారులు

- తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** చిత్తూరు తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు నివాసంలో మున్సిపల్ అధికారులు అనధికారికంగా తనిఖీలు చేయడం తగదని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎంపీ అభ్యర్థి దగ్గు మల్ల ప్రసాద్ రావు మాట్లాడుతూ అధికారాన్ని అడ్డం పెట్టుకొని అధికారులు వైకాపా నాయకులకు తొత్తులుగా మారి తన నివాసంలో నివాసంలో ఆదివారం ఉదయం శోధాలు నిర్వహించడం చట్ట విరుద్ధమన్నారు. అలాగే తన తనయుడు స్నేహితులు కారులో వెళుతుండగా చిత్తూరు ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద కొందరు రౌడీముఖలు దౌర్జన్యం చేశారని తెలిపారు. దాడి చేసిన వారిపై వారిపై చర్యలు తీసుకోవలసిన పోలీసులు బాధితుల వద్ద సెల్ ఫోన్ లాక్కోవడం అలాగే కారును పోలీస్ స్టేషన్ తరలించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి జగన్మోహన్



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు

మాట్లాడుతూ చిత్తూరు వన్ టౌన్ సిఐ అధికార పార్టీకి కండువా లేని కార్యకర్తగా వ్యవహరిస్తున్నారని ఈ విషయంపై ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది అన్నారు ఇలాగే కొనసాగితే కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపడతామని, తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు ఈ మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు రాజన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ మేయర్ కటారి హేమలత రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, కార్యాలయ కార్యదర్శి మోహన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోజు రోజుకు అమరనాథ్ రెడ్డికి పెరుగుతున్న ఆదరణ

- కీలపల్లిలో టీడీపీ తీర్థం పూచ్చుకున్న 77 కుటుంబాలు

**గంగవరం, మేజర్ న్యూస్:** పలమనేరు ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి కి రోజు రోజుకి ప్రజల్లో ఆదరణ పెరుగుతుందని మండల అధ్యక్షులు సోమశేఖర్ గౌడు పేర్కొన్నారు. ఎన్నికల సమీపిస్తున్న కొద్ది పలువురు ముఖ్య నేతలతో



పాటు పెద్ద ఎత్తున వైకాపా నాయకులు, కార్యకర్తలు అమర్నాథ్ రెడ్డి నాయకత్వం మీద నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరుతుందన్నారు . ఈ నేపథ్యంలో మండలంలోని కీలపల్లి పంచాయతీ కేంద్రంలో ఆదివారం మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి సమక్షంలో 77 కుటుంబాలు ఆదివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికీ కండువాలు వేసి ఆయన సాదరంగా టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మునస్వామి రెడ్డి, కిషోర్ రెడ్డి ప్రకాష్ రెడ్డి సురేందర్ రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి కోదండ రెడ్డి మా భాష నాగరాజు రెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి చంగల్రారెడ్డి మంజునాథ పరమేశ్వర్ రెడ్డి గోపాల్ సీనప్ప కృష్ణప్ప మునుస్వామి శంకర్ తదితరులు టిడిపి తీర్థం పూచ్చుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సోమశేఖర్ గౌడు, ప్రధాన కార్యదర్శి ప్రతాప్ రెడ్డి ప్రతాప్ రెడ్డి, నాయకులు వెంకటరమణ రెడ్డి,మురళి, కిరణ్, శివారెడ్డి, శివాజీ, లక్ష్మి నారాయణ, అశోక్, గిరిధర్, రవి,బాలాజి, హరి,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీతో అభివృద్ధి సాధ్యం: గురజాల ప్రతిమ

**చిత్తూరు అర్బన్ మేజర్ న్యూస్**: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని గురజాల ప్రతిమ పేర్కొన్నారు. ఈ మేరకు ఆదివారం నగరం లోని 16, 38 డివిజన్ల పరిధిలోని దుర్గానగర్ కాలని, ఏఎస్ఎం స్ట్రీట్, తానప్పశెట్టి వీది, రాగిమాను వీది, రంగారెడ్డి స్ట్రీట్ లలో ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మోహన్ సతీమణి గురజాల ప్రతిమ టిడిపి జనసేన బీజేపీ నేతలతో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివని, ఈ రెండు చేయగల సత్తా ఉన్న విజనరీ లీడర్



నారా చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా అందరూ కలిసి ఉమ్మడి ఎమ్మెల్యే ఎంపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించాలని కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు అర్హులందరికీ అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు గుడిపాల బాలాజీ నాయుడు, వైవీ రాజేశ్వరి, వసంత్ కుమార్, చిట్టిబాబు నాయుడు గిరి, రాంప్రసాద్, చిన్నబ్బ నాయుడు, జనసేన నేతలు దయారం, పుష్ప, బీజేపీ నేత చిట్టిబాబు, తెలుగు మహిళా నేతలు గౌరీ, కవిత, వనజ, లీలావతి, విజయ, రేవతి, ఉదయ, కాజురు లత, సబిత ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బియ్యపు మధుసూదన్ రెడ్డినీ మరొకసారి ఆశీర్వదించండి

## - అంజూరు తారక శ్రీనివాసులు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నాలుగు మాడవీధుల్లో 21,22 వార్డ్ లో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు. వైకాపా నాయకులు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైయస్సార్సీపి అభ్యర్థి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా వారి ఆదేశాల మేరకు 21,22వార్డులో గడపగడపకు వైయస్సార్ ప్రభుత్వం కార్యక్రమంని నిర్వహించాము. ఈ సంక్షేమ పథకాలు నవరత్నాలు పథకాలు అని గడపగడపకు అందయని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి కుటుంబంలో విద్య అర్హత ఎంత ముఖ్యమైనదో తెలుసుకుని ప్రతి పేద విద్యార్థికి అమ్మ ఒడి అనే పథకాన్ని ప్రవేశపెట్టారు దీనివల్ల ప్రతి పేద విద్యార్థి ఆనందంగా కార్పొరేటర్ స్కూలు నందు చదువుకుంటున్నారు అని తెలియజేశారు. అదేవిధంగా ఆటో కార్మికులకు ఆటో మిత్ర, టాక్సీ డ్రైవర్లకు, పొదుపు సంఘాలకు, ఇలాంటివి ఎన్నో కార్యక్రమాలు మన జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టినారు. ప్రతి ఒక్క కుటుంబంకి కూడా నవరత్నాలు పథకాలు అందినాయి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నాయకుడు చెప్పని విధంగా మీ ఇంటి కి పథకం చేరి ఉంటే వైయస్సార్ కాంగ్రెస్



వైకాపా ఎన్నికల ప్రచారంలో అంజూరు తారక శ్రీనివాసులు

పార్టీకి ఓటు వేయమని కోరుతున్నాము తెలియజేశారు. అటువంటి చెప్పే దమ్ము ధైర్యం ఉంటే ఏకైక వ్యక్తి మన వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒకరే అని తెలియజేశారు. జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ సైనికులకు పనిచేసి రాబోయే ఎలక్షన్ లో కచ్చితంగా శ్రీకాళహస్తి నియోజవర్గంలో గతంలో 38వేల మెజార్టీతో బియ్యపు మధుసూదన్ రెడ్డి విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు జబ్బర్ బాయ్, బాబాజీ, చిరి నాగేశ్వరరావు, కొండూరు నరసింహులు, పెరుమాళ్, షేక్ జిలాని భాష,షఫీ, హంస మనోహర్, పుట్టం రాజా ముదిరాజ్, ఉత్తరాది శ్రవణ్ కుమార్, ఆవుల శ్రీనివాసులు, ఫయాజ్, రిజ్వాన్, శివ యాదవ్, శ్రీవారి సురేష్,ఎంఆర్ మురళి యాదవ్, మొగరాల గణేష్, శ్రీనాథ్, ఫాజల్, ఆశ కిరణ్, అస్లాం, సుబ్రమణ్యం, పులి రామచంద్ర, బాహుబలి మోహన్, జయ, గౌస్, బుగ్గ హరి, ఇదే తుల, మాలతి, సుమతమ్మ, చిన్న, సుధీర్, ఈశ్వర్ సాయి, ప్రసాద్, గణేష్, మరియు వైయస్సార్ సిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బి.వి.ఎం శివశంకర్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ఆయన కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలను ప్రజలకు ఇంటింటికి పంచిపెట్టారు. గ్రామాలలోప్రధానమైన సమస్యలు త్రాగునీటి డ్రైనేజీ రోడ్లు బాగాలేదని ఆయన దృష్టికి ప్రజలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను 24 గంటలు త్రాగునీరు అదేవిధంగా చర్యలు తీసుకుంటానన్నారు. అదేవిధంగా డ్రైనేజీ రోడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ఏపీ రాష్ట్రానికి ప్రత్యేక హెూదావస్తుంద`న్నారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి జగపతి బాబుకి ఒక ఓటు మరొక ఓటు హస్తం గుర్తు పై ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, దొరస్వామి, నాగరాజ్, పై రోజ్, సుధాకర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మను దర్శించుకున్న దేవాదాయ అసిస్టెంట్ కమీషనర్



**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయ కొండ గంగమ్మ ను దర్శించుకున్న దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ ఏకాంబరం,మరియు శ్రీకాళ`హస్తీశ్వర దేవస్థానం కార్యనిర్వాహణ అధికారి ఆలయ దర్మకర్తల మండలి చైర్మన్ నాగరాజ రెడ్డి, కార్య నిర్వాహణాధికారి చంద్రమౌళి అమ్మవారి దర్శన భాగ్యం కల్పించి,తీర్థప్రసాదాలు అందజేసి, దుశ్శాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. తదనంతరం భక్తుల సౌకర్యాలు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

## దళిత ద్రోహి జగన్ : సమతా సైనిక్ దళ్ ధ్వజం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు చెందిన ప్రజలను తన అధికార దాహంతో దాడులు చేస్తూ దౌర్జన్యాలు చేసి భయభ్రాంతులకు గురిచేసిన జగన్ దళిత ద్రోహిని సమతా సైనిక్ దల్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావు ధ్వజమెత్తారు. బడుగు బలహీన వర్గాలను అణిచేవేతకు గురి చేస్తూ తన స్వార్థం కోసం మమ్మల్ని బలి పశువులు చేశారని మండిపడ్డారు. ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో విదేశీ విద్య పథకంతో ఎంతోమంది ఎస్సీ ఎస్టీ లు ఉన్నత విద్యను అభ్యసించారని, కానీ వైసిపి అధికారంలో కూర్చున్న వెంటనే ఎస్సీ ఎస్టీలకు విదేశీ విద్య ను నీరుగార్చి తమ స్వార్థానికి వినియోగించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి పాలన పట్ల ప్రజలు సరైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో చిత్తూరు జిల్లా సమతా సైనిక్ దళ్ అధ్యక్షులు రెడ్డప్ప, రాము, నాగేశ్వరరావు, వేదముత్తు పాల్గొన్నారు.

## ఓం శక్తి ఆలయానికి రూ.25వేలు విరాళం



**చౌడేపల్లి, మేజర్ న్యూస్:** చౌడేపల్లిలో నిర్మిస్తున్న ఓం శక్తి ఆలయానికి మాజీ సర్పంచ్ గాజుల పద్మావతమ్మ అల్లుడు రాధా, కుమార్తె శిరీష రూ.25120లు విరాళంగా ఇచ్చారు. వారికి ఓం శక్తి భక్తులు కృతజ్ఞతలు తెలుపుతూ దాతలు ముందుకు వస్తే గుడి నిర్మాణం త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు.కావున భక్తులు తమకు తెలిసిన వారికి తెలియజేసి అమ్మవారి ఆలయనిర్మాణానికి తోడ్పాటు అందించగలరని ఓం శక్తి గురుశక్తి పప్పు సావిత్రమ్మ,భవాణి తెల్పారు.

## జగనన్న మేనిఫెస్టో చూసి ఆదరించండి

**వెదురుకుప్పం, మేజర్ న్యూస్:** జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను చూసి ప్రజలు ఆదరించాలని గంగాధర నెల్లూరు నియోజకవర్గ వైసీపీ అభ్యర్థి కృపా లక్ష్మి కోరారు. ఆదివారం మండలంలోని అగ్గి చేనుపల్లి, దేవర గుడిపల్లి పంచాయతీల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతంనెరవేర్చడం జరిగిందన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకునే తత్వం జగన్మోహన్ రెడ్డి ది అని కొనియాడారు. నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో గంగాధర నెల్లూరు నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ బోడి రెడ్డి నారాయణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కామసాని పద్మ రెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి పేట ధనుంజయ రెడ్డి,, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బట్టే సుబ్రమణ్యం, సింగిల్ విండో డైరెక్టర్ జిగిని ముని కృష్ణారెడ్డి, నాయకులు భీమశంకర్ రెడ్డి, మునిరత్నం రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ నుంచి టీడీపీలోకి వలసల వెల్లువ



**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** చిత్తూరు నగరంలోని స్థానిక 9వ డివిజన్‌కు చెందిన గాంధీ నగర్ నందు అధికార పార్టీ వైసీపీ నేత చిన్నయ్య అలియాస్ విజయకుమార్, పాల్ శర్మ, అలేఖ్యలు తమ అనుచరులతో పాటు 300 మంది కార్యకర్తలతో వైసీపీని వీడి టిడిపి పార్టీలో చేరారు. వీరంతా ఆదివారం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గురజాల జగన్మో హన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు సమక్షంలో క్లస్టర్ ఇంచార్జి రాజ శేఖర నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి గురజాల జగన్మోహన్, దొరబాబులు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారు మాట్లాడు తూ వైసీపీ పాలనలో దళితులకు తీవ్ర అన్యాయం జరిగిందని, సబ్ ప్లాన్ నిధులు సైతం అందించకుండా దళితుల అబివృద్ధికి అడ్డుపడ్డారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ కటారి హేమలత, బొల్లినేని మధన్, సతీష్ ఉమ్మడి పార్టీల నేతలు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రచారాల్లో రెచ్చగొట్టే ధోరణి మంచిది కాదు

**40 ఏళ్ల ప్రత్యక్ష రాజకీయాలలో ఇలాంటి సంఘటన మరువలేనిది**

**యువత మత్తులో ఎదుటివారిని గుర్తించలేని పరిస్థితుల్లో దాడులు**

**దాడుల యదార్థ సంఘటనను వివరించిన మబ్బు దేవ నారాయణ రెడ్డి**



మాట్లాడుతున్న మబ్బు దేవనారాయణ రెడ్డి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రచారాలలో రెచ్చగొట్టే ధోరణి మంచిది కాదని, 40 ఏళ్ల ప్రత్యక్ష రాజకీయ చరిత్రలో ఇలాంటి సంఘటన మరువలేనిదని, హుందాగా వ్యవహరించాల్సిన సమయంలో దాడులకు తెగబడడం సమంజసం కాదని టిడిపి రాష్ట్ర కార్యదర్శి మబ్బు దేవనారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గిరిపురంలో జరిగిన ఘటనలో తాను ప్రత్యక్షంగా పరిశీలించిన అంశాలను మీడియాకు వివరించారు. మత్తులో గుర్తు తెలియక గంజాయి సేవించిన యువత ఎదుట ఉన్న వారిని గుర్తించలేని పరిస్థితుల్లో దాడులకు తెగబడ్డారన్నారు. తిరుపతిలో ఏనాడు లేని ఈ గంజాయి సంస్కృతిని పెంచి పోషిస్తున్నది ఎవరో ప్రజలందరికీ తెలుసన్నారు. 2019 ఎన్నికల తర్వాత తిరుపతిలో రాజకీయ పరిస్థితి, సంస్కృతులు పూర్తిగా గాడి దప్పాయని, ఇతర ప్రాంతాలకు చెందిన వారు తిరుపతికి వచ్చి ఓట్లు వేయడం తిరుపతి ఎంపీ ఉప ఎన్నికలో తిరుపతి ప్రజలు ప్రత్యక్షంగా చూశారన్నారు. ఇటువంటి సంస్కృతిని తీసుకువచ్చింది వైఎస్ఆర్సిపి పార్టీ కాదా అని ప్రశ్నించారు. పోలింగ్ తేదీ వరకు కూటమి పార్టీలకు చెందినవారు సంయమనం పాటించాలని, అధికార పార్టీ నాయకులు బరితెగిస్తే పరిస్థితులను తాము కూడా అదుపు చేయలేమని స్పష్టం చేశారు. ఆయా పరిస్థితుల్లో ఏమి జరిగినా పోలీసులు బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. సహనాన్ని పరీక్షించే ప్రవర్తన ఎవరికి మంచిది కాదని, కవ్వింపు చర్యలు ఇకనైనా మానుకొని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలాగా రాజకీయ పక్షాలు వ్యవహరించాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో సిద్ధారెడ్డి, మోహన్, విజయ భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగా మధన్న ను ఆశీర్వదించండి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఈసారి జరగబోయే 2024 సార్వత్రిక ఎన్నికలలో వైఎస్ఆర్సిపి శ్రీకాళహస్తి నియోజకవర్గం అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డిని మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని రేణిగుంట పట్టణంలోని బూత్ నెంబర్ 154, 155 లో రేణిగుంట గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ ఇర్ఫాన్ 7వార్డ్ నెంబర్ రిజ్వాన్, ప్రచారం చేపట్టారు. ఇంటింటికి సీఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ నియోజకవర్గ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం చేపట్టారు. సందర్భంగా ఉపసర్పంచ్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన నాటి నుండి నేటి వరకు ప్రతినిత్యం ప్రజాసేవలో అందరికీ అందుబాటులో ఉంటూ రేణిగుంట ప్రజా సమస్యలను పరిష్కరించి నేడు ప్రజలకు మరింత దగ్గరయ్యేందుకు మరో అడుగు ముందుకు వేయనున్నారు తనకు ప్రజలందరూ మరోసారి ఆశీర్వదించాలని ఉప సర్పంచ్ ఇర్ఫాన్ కోరారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట వైఎస్ఆర్సిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## కూర్మాయిపల్లిలో గడపగడప



**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజవర్గం బంగారుపాలెం మండలం కూర్మాయిపల్లి సచివాలయ పరిధిలో, కూర్మాయపల్లి కుమ్మరపల్లి రోల్లవారి పల్లి వీటికి సంబంధించిన ఎస్సీ కాలనీలలో బంగారుపాలెం మండల వైయస్ఆర్సీపీ నాయకుల ఆధ్వర్యంలో గడపగడప కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్ళినప్పుడు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ఎంతో ఆనందకరంగా ఉందని గ్రామస్తులు మహిళలు తెలిపారు. అలాగే నవరత్నాల మాకెంతో ఉపయోగపడిందని గ్రామస్తులు తెలియజేశారు. మహిళలకు ప్రవేశపెట్టిన పథకాలు చాలా అద్భుతంగా ఉన్నాయని మహిళలు తెలిపారు. కార్యక్రమంలో చిత్తూరు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాంచంద్రారెడ్డి రాష్ట్ర పాలయకిరి కార్పొరేషన్ చైర్మన్ ఎంబి కుమార్ రాజా, మాజీ ఎమ్మెల్యే లలిత థామస్, జడ్పిటిసి సోమశేఖర్, ఎంపీపీ అమరావతి,వైస్ ఎంపీపీ శిరీస్ రెడ్డి, నాయకులు ప్రవీణ్ రెడ్డి, శరత్ రెడ్డి,దత్తాత్రేయ రెడ్డి,ఏపీ సాహిత్య అకాడమీ డైరెక్టర్ హిమబిందు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కిషోర్ కుమార్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజు.యువత ఉపాధ్యక్షులు, కొత్తపల్లి మహేంద్ర, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్, బంగారుపాళ్యం ఉపసర్పంచ్ కామరాజు, రఘు,రాగి మాను పెంట గోవిందస్వామి, కూర్మాయపల్లి సర్పంచి హేమలత బాబు రెడ్డి, మాజీ సర్పంచ్ దొరస్వామి రెడ్డి, నాయకులు ఆనంద్ రెడ్డి ఈశ్వర్ రెడ్డి, బిందు సతీష్ రెడ్డి, కృష్ణారెడ్డి,జగదీష్,రెడ్డి, ఎం.వి.గిరి ఉపసర్పంచ్ కుమారస్వామి, మాజీ సర్పంచి చంద్రారెడ్డి, అశోక్ రెడ్డి, మండల యువత అధ్యక్షులు జగదీష్, మొగిలి యువత అధ్యక్షులు గజేంద్ర,సుబ్రహ్మణ్యం, రఘుపతి రాజు, ముబారక్,కిరణ్,జగదీష్ తదితర మండల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రత్యేక హోదా ఇవ్వకుండా బీజేపీ రాష్ట్రానికి మోసం చేసింది

**తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చింతామోహన్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పార్లమెంటు సాక్షిగా నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఇచ్చిన ప్రత్యేక హెూదా హామీని బిజెపి ప్రభుత్వం తుంగలోకి తొక్కిం దని తిరుపతి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చింతా మోహన్ పేర్కొన్నారు. ఆదివారం శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిధిలోని జీవగ్రాం, ఎలమండ్యం, ఎంఎం వాడ, శ్రీకాళ`హస్తి టౌన్‌లో బజారు స్ట్రీట్ నాలుగు మాడ వీధుల్లో శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి రాజేష్ నాయుడు తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడు తూ ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేక హెూదా ఇవ్వ డంలో బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ఆంధ్రులను మోసం చేసిన బిజెపి ఎన్డీఏ కూటమికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. విభజన హామీలు ఒకటి నెరవేర్చలేదని, ఇటు అధికార వైసిపి ప్రభుత్వం, ఆటు ప్రతిపక్ష టిడిపి పార్టీలు కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా ప్రశ్నించలేని దౌర్భాగ్య స్థితిలో ఉందన్నారు. పదేళ్లపాటు అధికారాన్ని పంచుకున్న టిడిపి వైసిపిలు రాష్ట్ర అభివృద్ధికి చేసిన మేలు శూన్యమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సాధించిన మన్నవరం బెల్ ఫ్యాక్టరీ దుగ్గరాజపట్నం ఓడరేవు పోర్టు పనులను ఆపేసిన ఘనత వైసిపి టిడిపి బిజెపిలకే దక్కిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ నిద్రలేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతినిత్యం అబద్ధాలు చెబుతూ కాలం గడుపుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ దేశానికి ఎన్నో మంచి పనులు చేసిందని తాము చేసిన పనులను చెప్పి ఓట్లు అడుగుతుంటే, బిజెపి ఏ అర్హతతో ఓట్లు అడుగుతున్నారో చెప్పాలన్నారు. పదేళ్ల కాలంలో నరేంద్ర మోడీ ఒక్క ప్రస్థాన్ ఫ్రెండ్స్ కూడా నిర్వహించలేదని, మీడియా ముందుకు రావడానికి నరేంద్ర మోడీ జంకుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు, సంవత్సరాలుకు ఐదు లక్షలు ఉచితంగా ఇస్తామన్నారు. అలాగే కేజీ టు పీజీ ఉచిత విద్య, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, పంటకు గిట్టుబాటు ధర కోసం ప్రత్యేక చట్టం చేస్తామన్నారు. ప్రత్యేక హెూదా ఇవ్వడంతో పాటు, చట్టంలోని అన్ని హామీలను అమలు చేస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రౌడీ రాజ్యం అవినీతి రాజ్యం వేలుతోందన్నారు. వెంకటగిరిలో నిర్వహించిన ముఖ్యమంత్రి సభకు కనీసం 3,000 మంది కూడా రాలేదని, ఎన్నికల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, వైసిపి ప్రభుత్వం ఘోరంగా ఓడిపోతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి రాజేష్ నాయుడు నరేంద్ర నాయుడు తేజోవతి, గోపి గౌడ్, రవి, శాంతి యాదవ్, ముని శోభ, తదితరులు పాల్గొన్నారు.

## నిజాయితీగా ఉంటా.. ఆదరించండి..



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** మంచి విద్యార్హత నాకుంది, చిన్న స్థాయి నుంచి ఎదిగా, నిజాయితీగా ప్రజాసేవ చేస్తా,ఒక్కసారి ఆదరించండి సత్య వేడులో అభివృద్ధి ఏమిటో చేసి చూపిస్తానంటూ స్వతంత్ర అభ్యర్థి రమేష్ బాబు కోరారు ఆదివారం యాచటి రమేష్, ఆయన సతీమణి డాక్టర్ దుర్గాదేవి వరదయ్యపాలెం, బుచ్చి నాయుడు కండ్రిక మండలాల్లో సుడిగాలి పర్యటన చేశారు తమిళనాడుకు దగ్గరలో ఉన్న సత్యవేడు అభివృద్ధిలో బాగా వెనుకబడి ఉంది, ఉపాధి అంతంత మాత్రమే, రోడ్లు అద్వానంగా ఉన్నాయి, మంచినీటి వసతు లు ఇంకా మెరుగు పడలేదు.ఒక్క అవకాశం ఇవ్వండి.ఉద్యోగ ఉపాధి అవకాశాలతో పాటు పేదల రూప రేకులు మారుస్తానని రమేష్ పేర్కొన్నారు ఓట్లు వేసుకోవడం.అనంతరం ఇక్కడ ఓటర్ల నోట్లలో మట్టి కొట్టడం దశాబ్దాలుగా జరుగుతోందని, ఆ సంస్కృతిని దూరం చేసి ప్రగతి ఏమిటో చూపిస్తామని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో రెవెన్యూ కుంభకోణం వల్ల పేదలు, మధ్యతరగతి కుటుంబాలు అవస్థలు పడుతున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. ఒక అవకాశం తనకి ఇస్తే, బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో జరి గిన భూకుంభకోణాలు వెలికితీసి చర్యలు తీసుకుంటామని రమేష్ ఓటర్లకు హామీ ఇచ్చారు.

## చంద్రబాబు అండతో నియోజకవర్గ అభివృద్ధి చేస్తా

**- తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డాక్టర్ థామస్**

**కార్వేటి నగర్, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత జాతీయ అధ్యక్షుడు నారా చంద్ర బాబు నాయుడు అభివృద్ధి ప్రదాత అండతో గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ అభివృద్ధి చేస్తా మని తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ శాంతి రెడ్డి అన్నారు. కార్వేటి నగరం మండలం కే యం పురం పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాల ప్రయోజనాలను వివరించారు. సైకిల్ సైకిల్ గుర్తుకి మా ఓటు ఎమ్మెల్యే అభ్యర్థి నడుస్తాం దీంతో గ్రామ గ్రామాల తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి థామస్‌కు మహిళలు హారతిలిచి స్వాగతం పలికారు. మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, వికలాంగులకు 6000 పెన్షన్లు, వితంతువులకు 4000 పెన్షన్, మహిళలకు ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్ ఉచిత, రైతులకు రెండు లక్షలు ఆర్థిక సహాయాన్ని అందించడం, ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే రాజధాని ఏర్పాటు చేయడం, నిరుద్యోగ భృతి 3000, మెగా డీఎస్సీ ఏర్పాటు చేయడం వంటి అభివృద్ధి పథకాలలో వివరించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ సైకిల్ పై ఓట్లు వేయాలని, పార్లమెంట్ అభ్యర్థి దగ్గు మళ్ళ ప్రసాద్ రావు సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, ప్రధాన కార్యదర్శి రాజేంద్రరెడ్డి, సోమశేఖర్, ధన శేఖర్ రాజులు పాల్గొన్నారు.

## దేవుడిమాన్యం సైతం వదలని తేదేపా కార్యకర్త

**- ప్రత్యక్ష మద్దతిస్తున్న వైకాపా నాయకుడు**

**- ఈ దశలో వైకాపాకు ఓట్లు గల్లంతు.. చోద్యం చూస్తున్న నాయకులు**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** పట్టణంలోని బస్టాండ్ పరిసర ప్రాంతాలలో కాశీవిశ్వేశ్వర మాన్యం, వేణుగోపాల మాన్యం కొందరు తెలుగుదేశం కార్యకర్త ఆక్రమించుకున్నాడు.ఐతే చౌడేపల్లి మాజీ యం.పి.పి రెడ్డి ప్రకాష్ సదరు తెలుగుదేశం కార్యకర్త ఉమాపతికి ప్రత్యక్షంగా మద్దత్తు ఇస్తున్నారు.దేవాదాయ భూముల ఆక్రమణ జరుగుతుందని ఉత్తరాది హరిప్రసాద్ ఆక్రమణ ను అడ్డుకోవడానికి వెళ్తే మేమంతా ఒక్కటే ,మా అనుమతులు లేకుండా ఒక్కఇటుక కూడా పెట్టలేవు అని రెడ్డిప్రకాష్ మాట్లాడినాడు. ఈ విషయం పైన చౌడేపల్లి వై.కా.పా నాయకులు ఎందుకు నోరుమెదపడం లేదు.అంటే చౌడేపల్లిలో గల వై.కా.పా నాయకులు ఇటు ప్రత్యక్షం గా, అటు పరోక్ష్యంగా తెలుగుదేశం పార్టికి మద్దతు ఇస్తున్నట్లే కదా! ఐతే కొందరు వైకాపా నాయకులు ఇక రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వమేనని చీకటి ఒప్పందాలు కుదు ర్చుకున్న ట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.ఐతే మాజీ యం.పి.పి.కూడా ఇదే దారిలో ఉన్నట్లు అక్కడక్కడ గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో తెలుగుదేశం కార్యకర్త భూ ఆక్రమణకు వైకాపా మద్దతు ఇస్తుంది. ఇది తెలియక ఈ నాయకులు ఆయన్ను ముందువరసలో కూర్చో పెడుచు న్నారు. కావున ఇప్పటికైనా వైకాపా నాయకులు ఆయన్ను ప్రక్కన పెడితే వైకాపా పుంజు కుంటుంది. లేకపోతే వైకాపా ఓటుబ్యాంకు గల్లంతే అని టీకొట్టు కబుర్లు వినిపిస్తున్నాయి.

## పత్రికల్లో వార్త వస్తే నాకేమి తగ్గేదేలే!

**- రూ.950 ఇస్తేనే సిలిండర్**

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ దినపత్రికల్లో వస్తున్న వరసకథనాలు వస్తున్నప్పటి తగ్గేదేలే అంటున్న చౌడేపల్లి శబరీష్ గ్యాస్ ఏజెన్సీ వారు.కేంద్రప్రభుత్వం గ్యాస్ వినియోగదారుల కోసం 839 రూపాయలు ఫిక్స్ చేసినది.ఐతే శబరీష్ గ్యాస్ ఏజెన్సీ వారు మాత్రం సిలిండర్ పైన చౌడేపల్లిలో ఐతే 850 రూపాయలు, చారాల దుర్గసముద్రంలో రెండురోజుల క్రితం 900 రూపాయలు ఆదివారం ఉదయం 950 రూపాయలకు గ్యాస్ సిలిండర్లు సబ్ ఏజెంట్ ద్వారా అమ్ముచున్నారు.వరుస వార్తాకథనాలు వచ్చిననూ కూడా శబరీ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారు అధిక ధరలకు గ్యాస్ సిలిండర్లు అమ్ముచున్నారు.శబరీష్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ వారిపై ఆదాయానికి మించి ఆస్తులు ఉన్నట్లు సమాచారం అందినది. ప్రభుత్వం వారు గ్యాస్ రేటు ఫిక్స్ చేసినప్పటికి వినియోగదారులను దోచుకుంటున్న ఇటు వంటి వాళ్ళపై చర్యలు తీసు కోరా? స్థానిక పత్రికల్లో వార్తాకథనాలు వస్తున్నప్పటి ఎటువంటి సందేహము లేకుండా యతేచ్ఛగా లద్దిగం గ్రామంలో 950 రూపాయలకు సిలిండర్ విక్రయిం చారంటే ఏమనాలి? ఇటువంటి సంఘటనలు జరుగుతున్ననూ పౌరసరఫరా అధికారులు ఎటువంటి దాడులు నిర్వహించలేదంటే కారణం ఏమైయుంటుందో ప్రజలు ఆలోచిస్తున్నా రు. ఈ విషయం పైన గ్రామీణ ఆగ్రో రీ కన్స్ట్రక్షన్ డెవలప్ మెంట్ సొసైటీ(గార్డ్స్) స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఉత్తరాది హరిప్రసాద్ తీవ్రంగా ఖండిస్తున్నారు.ప్రజాధనాన్ని చేస్తూ సరైన ధరకు అమ్మకుండా అధికధరలకు అమ్ముచున్న వారిపై వెంటనే సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాలని అట్లు తీసుకోని పక్షం లో వినియోగదారుల కోర్టును ఆశ్రయించాల్సి వస్తుందని హెచ్చరించాడు. పౌరసరఫరా అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఉత్తరాది హరిప్రసాద్ డిమాండ్ చేస్తున్నారు.

# రెచ్చగొడితే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు

**- వైఎస్ఆర్సీపీ నేతల హెచ్చరిక**

**తిరుపతి, మేజర్‌న్యూస్:** గతంలో ఎన్నడూ లేని విధంగా ఆధ్యాత్మికత తిరుపతి నగరంలో తమ స్వార్థ రాజకీయ కాంక్షతో కూటమి నేతలు దాడులు చేస్తూ తెరలేపడం దుర్మార్గమని, అల్లర్లతో రెచ్చగొడితే ప్రజా ఆగ్రహానికి గురిపాక తప్పదని వైఎస్ఆర్సీపీ నేత, టౌన్ బ్యాంక్ వైస్ చైర్మన్ వాస యాదవ్ హెచ్చరించారు. ఆదివారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యం లో కూటమి నేతలు అవలంబిస్తున్న కుట్ర రాజకీయ దౌర్జన్యాలపై తీవ్ర స్థాయిలో అగ్రహం వ్యక్తం చేశారు. గతంలో అనేక రాజకీయ పార్టీలు పోటీతో ప్రచారాలు చేసినా ఇలాంటి విషపూరిత సంస్కృతికి పాల్పడుతూ కొట్టుకున్న దాఖలాలు లేదన్నారు. అయితే చిత్తూరు ప్రజల చీత్కారానికి గుర్రై అవకాశవాది. రాజకీయాల ఆకాంక్షతో తిరుపతిలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆరని ప్రశాంతమైన తిరుపతి నగరంలో రౌడీయిజం సంస్కృతి అవలంభించడం సిగ్గు మాలిన చర్య అన్నారు. ఎలాగైనా పోటీలో గెలిచి తీరాలన్న దుర్మార్గపు ఆలోచనలతో చిత్తూరు, ఏలూరు అల్లరిమూకలను తిరుపతికి దిగుమతి చేసి దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్నారు. నిన్న గిరిపురంలో ప్రశాంతంగా ప్రచా రం చేస్తున్న వైఎస ఆర్సీపీ బీసీ నేతలపై దాడులకు పాల్పడు తూ శాంతి భద్రతల కు విఘాతం కలిగిం చడ హేమమైన చర్య అన్నారు. తిరుపతినగరాన్ని ప్రపంచంలోనే ఒక మార్గదర్శకమైన నగ రంగా తీర్చిదిద్దాలనే తపనతో భూమన కుటుంబం నిరంతరం శ్రమి స్తోందన్నారు. అభివృద్ధిని చూపి ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, తిరుపతి ఎమ్మెల్యే, అభ్యర్థి భూమన అభినయరెడ్డికి అడుగడుగునా అశేష ప్రజాదరణ లభిస్తోందన్నారు. దీన్ని చూసి ఓర్వలేక కూటమి నేతలు రౌడీ మూకలతో దౌర్జన్యాలకు, దాడులకు పాల్పడి తద్వారా లబ్దిపొందాలని చూస్తే తిరుపతి ప్రజలు సహించరని హితవు పలికారు. ఈ సమావేశంలో వైఎస్ఆర్సీపీ సేవా దళ్ నగర అధ్యక్షుడు అరుణ్ యాదవ్, బీసీ నేత బాలాజీ, నాయకులు కోదండ, చంద్ర, ప్రకాష్, కోటి, వినోద్ పాల్గొన్నారు.



## అధికార కోసం కుటుంబం బలి

**వివేక హత్యను ఎన్నికల ప్రచారానికి వాడుకున్న నీచ సంస్కృతి జగన్‌ది**

**: రాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం ఆరోపణ**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తన స్వార్ధ రాజకీయం కోసం గతంలో తన తండ్రిని, ఇప్పుడు తన బాబాయి తల్లి చెల్లిని, కుటుంబాన్ని బలి చేసిన ఘనుడు సీఎం జగన్ అని తెలుగుదేశం రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాల సుబ్రమణ్యం విమర్శించారు. ఆది వారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన వైసిపి అరాచక పాలన అంతం – కూటమి పంతం ఎన్డీఏ చార్జ్ షీట్ అనే కరపత్రాన్ని ఆవిష్కరించారు. అధికారం చేపట్టిన నాటినుండి సీఎం జగన్ తన అరాచక పాలనతో రాష్ట్ర ప్రజలను వంచనకు గురి చేశారన్నారు. ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో వివేకానంద రెడ్డి హత్యకు గురి అయితే సిబిఐ ఎంక్వయిరీ వేయ్యాలని డిమాండ్ చేసిన వ్యక్తి, అధికారంలో ఉన్న రోజుల్లో ఏనాడైనా సిబిఐ ఎంక్వైరీ వేయాలని ప్రయత్నించారా అని ప్రశ్నించారు. వివేక హత్యను తన ఎన్నికల ప్రచారానికి వాడుకున్న నీచ సంస్కృతి జగన్ ది అన్నారు. నేడు జగన్ గురించి సొంత చెల్లెలు వీధుల్లో ఎలా మాట్లాడుతున్నారో రాష్ట్ర ప్రజలందరూ చూస్తున్నారన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి ప్రజా సంక్షేమ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా పదవి రావడంతో బాలసుబ్రమణ్యం అనుచరులు కండువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో పెరుమాళ్ మధు, విజయలక్ష్మి, ఖాజా పాల్గొన్నారు.



## టీడీపీ, వైసీపీ నేతల బాహాబాహి

**బోయకొండలో టీడీపీ నేతలపై వైసీపీ వర్గీయుల దాడి**

**టీడీపీ వర్గీయుల దాడిలో వైసీపీ కార్యకర్తలకు గాయాలు**

**చౌడేపలి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండలో టిడిపి వర్గీలపై వైసీపీ వర్గీయులు దాడి చేయగా వైసిపి వర్గీయులపై టీడీపీ వర్గీయులు దాడి చేసిన సంఘ టన ఆదివారం ఉదయం వెలుగు చూసింది. చిత్తూరు జిల్లా, పుంగ నూరు నియోజకవర్గంలోని, చౌడేపల్లి మండలం బోయకొండలో టిడిపి వైసిపి మధ్య వర్గవిభేదాలు భగ్గు మన్నాయి. టిడిపి ప్రచార రతాన్ని ధ్వంసం చేస్తుండగా అడ్డుకు న్న యువకునిపై వైసిపి వర్గం దాడి చేశారని బాదితుడు ఆరోపించారు. కాగా దాడుల్లో టిడిపి వర్గీయులు వైసిపి వర్గీయులు గాయపడి మదనపల్లి జిల్లా ఆస్పత్రిలో చేరారు. బోయకొండ భవాని నగర్లో వుండే వైసిపికి చెందిన షికారి వెంకటరెడ్డి వర్గీయులు టిడిపికి చెందిన చిట్టి రమేష్ రెడ్డి వర్గీయులు శనివారం సాయంత్రం గొడవ పడ్డారు. గొడవ తారస్థాయికి చేరి టీడీపీ ప్రచారానికి భోజనా లు తీసుకెళు తున్న టెంపు అద్దాలు పగలగొట్టారని చిట్టి రమేష్ రెడ్డి వర్గీయులు ఆది శేషు తదితరులు గొడవకు వెళ్లారు. దీంతో వెంకటరెడ్డి, రమణ మరి కొందరు జరిపిన దాడిలో ఆది శేషు, మరికొందరు గాయపడ్డారు. ఎదురు దాడిలో వైసిపి వర్గీయులు గాయపడ్డారని సమాచారం. ఇరుపక్షాలపై కేసులు నమోదు చేశారని వినికిడి.

## ప్రజలకు సేవకుడిగా పనిచేస్తా .. గెలిపించండి

**- ఎన్నికల ప్రచారంలో వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్**



**సత్యవేడు, మేజర్‌న్యూస్:** తనను ఆదరించి గెలిపిస్తే నియోజకవర్గ ప్రజలకు సేవకుడిగా పని చేస్తానని సత్యవేడు వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం స్థానిక జడ్పి టిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయన వైఎస్ఆర్సిపి నేతలతో కలిసి మండ లంలోని పెద్దఈటిపాకం, సత్రం, రాచపాలెం, చిన్న ఈటిపాకం, పాలగుంట, కొత్తమారి కుప్పం, అమావాస్య రెడ్డి కండ్రిగ, కాలము నాయుడు పేట, ఎన్ఆర్ అగ్రహారం తదితర గ్రామాల్లో పర్యటించి ఓటును అభ్యర్థించారు. సురుటుపల్లిఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి, మాజీ ఆలయ చైర్మన్ బుజ్జ రెడ్డి,సింగిల్ విండో అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, సచివాలయ మండల కన్వీనర్ సోమశేఖర్,బెల్ట్ రమేష్ తది తరులు హాజరయ్యారు. ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్ మాట్లాడుతూ పేదల జీవన ప్రమా ణాలను మెరుగుపరచడానికి గత ఐదేళ్లలో అనేక సంక్షేమ పథకాలను ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేశారన్నా రు. బటన్ నొక్కి సంక్షేమ పథకాల లబ్ధిని లబి ధదారుల ఖాతాలోకి నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. దీంతోపాటు పరిపాలన సౌల భ్యం కోసం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు.తద్వారా ఏ చిన్న పని కూడా గతంలో మండల కేంద్రానికి పరుగులు తీస్తున్న ప్రజలు నేడు స్థానికంగా సచివాలయం ద్వారా పనులు పూర్తవుతున్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అలాగే పేద రోగులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్యశ్రీ పరిమితిని 25 లక్షలకు పెంచడం జరిగింది అన్నారు.ఆరోగ్య సురక్ష వంటి వినూత్న పథ కాలు రాష్ట్రంలో అమలు జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపిస్తే రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులన్ని పూర్తి చేయడంతో పాటు మూడు రాజధానుల నిర్మాణం పూర్తి కావడం ఖాయమన్నారు. తద నంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నూక తోటి రాజేష్ వైయస్ఆర్సీపీ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటిం టికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఫ్యాన్ గుర్తుపై ఓటును ముద్రించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ నేపథ్యంలో ప్రతి గ్రామంలోనూ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతో రాజేష్కు ప్రజల నుంచి అపూర్వ స్వాగతం లభించింది. ఈ క్రమంలో అమావాస్య రెడ్డి కండ్రిగ గ్రామంలో నూకతోటి రాజేష్కు ఘనం గా స్వాగతం పలికారు. జడ్పిటిసి విజయలక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి దంపతులు ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోటి రాజేష్‌కు గజమాలతో సత్కరిం చారు. మహిళలు అడుగడుగునా కొబ్బరి కాయలు కొట్టి దిష్టి తీశారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు రూబెన్, గోవిందస్వామి, శేఖర్, జయ బాలాజీ, ఎంపిటిసి సరావన,మోహన్ రెడ్డి, బాలయ్య, వైఎస్ఆర్సిపి నాయకులు శ్యాం ప్రసాద్ రెడ్డి, రమణ, గురుప్రసాద్, శ్రీనివాసులు రెడ్డి, ఢిల్లీబాబుయాదవ్, పునీత్కుమార్, పామాంజ రాజేష్, మస్తానమ్మ, ఎంపీ రవి, రాబర్ట్, రాము, వెంకటేశులు, మాస్టర్ స్కూల్ అధినేత శ్రీనివాసులు రెడ్డి, పలని, శ్రీరాములు రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందస్వామి, పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.







# తాడిపత్రి సిద్ధం సభ


















సమావేశంలో మాట్లాడుతున్న విముక్తి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రజని

## అక్రమ రవాణా బాధితులను ఆదరించండి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** అక్రమ రవాణా బాధితులు, సెక్స్ వర్కర్స్ సమస్యల పట్ల రాజకీయ పార్టీలు స్పందించి వారి సమస్యలు పరిష్కారించి ఆదరించేందుకు చర్యలు తీసుకోవాలని విముక్తి సంస్థ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు రజని విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 2022 నాటికి దేశంలో సుమారు 1.40 లక్షల మంది వ్యభిచార వృత్తిలో ఉన్నారని పేర్కొన్నారు. వీరికి ప్రధాన జీవనోపాధి లేకపోఓవదం, కుటుంబ ఆర్థిక పరిస్థితులు కారణమేకాక ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పేరిట మోసపోతూ ఈ వృత్తిలోకి వెళ్లి ధీనావస్థ స్థితిలో బతుకులు వెళ్లతీస్తున్నారని వాపోయారు. అక్రమ రవాణా బాధిత మహిళలకు, సెక్స్ వర్కర్స్ కు పునరావసం కల్పించడంలో, వారికి నష్టపరిహారం అందించి జన జీవనస్రవంతిలో చేర్చి ఆదరించే దశగా ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో రాజకీయ పార్టీలు తగు చర్యలు తీసుకొని ఆదరించాలని కోరారు. ఈ సమావేశంలో హెల్ప్ కమ్యూనికేషన్ ప్రతినిధి రామోహన్, విముక్తి రాష్ట్ర ఉప కార్యదర్శి శాంతి, రాష్ట్ర నాయకురాలు లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

## ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి - దూదేకుల సంఘం



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డి కోసం శ్రీకాళహస్తి తరపున దూదకుల సంఘం కులస్తులు విస్తృతంగా నియోజకవర్గం మొత్తం ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా దూదేకుల సంఘం అధ్యక్షులు బాబు మాట్లాడుతూ వైసీపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బియ్యపు మధుసూదన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని సహృదయంతో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ నాగూర్ సుల్తాన్ గఫూర్ అల్తాఫ్ మస్తాన్ భాష తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**కోట, మేజర్‌న్యూస్:** కోట మండల పరిధిలోని వంజివాకలో 212 పోలింగ్ కేంద్రాన్ని ఆదివారం ఎంపీడీవో శంకరయ్య పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో ఉండవలసిన పలు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శంకరయ్య, ఈఓపిఆర్డి శ్రీనివా సులు, పంచాయితీ సెక్రటరీ రియాజ్ ఉన్నారు.

## మూకుమ్మడిగా వాలంటీర్లు రాజీనామా

**కోట, మేజర్ న్యూస్ :** కోట మండలం కొత్తపాలెం సచివాలయ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 19 మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా మూ కుమ్మడి రాజీనామాలు చేశారు. ఆదివారం వారు రాజీనామా పత్రాలను ఎంపీడీవో శంకరయ్యకు సమర్పించారు. ఈ సందర్భంగా వాలంటీర్లు మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రభుత్వానికి వారధిగా లబ్ధిదారులకు అందజేశామన్నారు. వృద్ధులకు ,వికలాంగులకు, వితంతువులకు ,అనారోగ్యంగా ఉన్న రోగులకు ఇంటి వద్దకే వెళ్లి పింఛన్లు అందజేశామన్నారు. అలాంటిది వాలంటీర్లను టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు హేళన చేస్తూ పలు ఆరోపణలు చేస్తున్నందున మనస్థాపం చెంది తాము స్వచ్ఛందంగా విధుల నుంచి తప్పుకుంటూ రాజీనామాలు చేస్తున్నామని తెలిపారు.



# కడప ఫ్రాక్షన్‌కు తిరుపతిలో చోటు లేదు

**- వైసీపీకి ప్రజాధరణ లేక కూటమిపై విమర్శలు**
**- ఓటమి భయంతోనే గంజాయి బ్యాచ్ దాడులు**
**- దాడులు చేసింది ఎవరో తెలుసు కానీ నిందలు మాపై**
**- ఆరణి శ్రీనివాసులు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** ఆధ్యాత్మిక నగరంగా విరజల్లుతున్న తిరుపతి నగరంలో కడప ఫ్యాక్షన్ కు స్థానం లేదని, కడప సంస్కృతిని, రాజకీయాన్ని తిరుపతిలో తెర లేపుతున్నది ఎవరో.? చెప్పాలని, అధికారంలోని వైసీపీకి ప్రజాధరణ కరువై మాపై నిందా నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు స్పష్టం చేశారు. రాజారెడ్డి ద్వారా కడప సంస్కృతిని తిరుపతిలో గత 30 ఏళ్ళుగా అమలు చేస్తున్నది నువ్వు కాదా అంటూ కరుణాకర్ రెడ్డిని ఆయన ప్రశ్నించారు. హత్యా రాజకీయాలు... సెటల్మెంట్స్ కు పెట్టింది పేరైన కరుణాకర్ రెడ్డికి నన్ను విమర్శించే అర్హత లేదన్నారు. ప్రచారంలో భాగంగా ఆదివారం టిడిపి క్లస్టర్ ఇంచార్జి మబ్బు దేవనారాయణరెడ్డి ఆధ్వర్యంలో 46 48 డివిజన్లో, అలాగే సాయంత్రం 47 49 డివిజన్లో ఆరణి శ్రీనివాసులు ఇంటింట ప్రచారాన్ని చేపట్టారు. ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో మొదటి నుంచి కరుణాకర్ రెడ్డి కడప ఫ్యాక్షన్ రాజకీయాలు చేస్తూ ప్రశాంత వాతావరణాన్ని దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. ఎన్నికల సంఘం అనుమతితో తాము ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంటే గంజాయి బ్యాచ్ ను పంపి గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. పోలీసులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గూండాలు మాపైకి దాడికి ప్రయత్నిస్తుంటే ప్రేక్షకపాత్ర పోషిస్తున్నారని ఆరోపించారు. అన్ని అనుమతులుతో ప్రచారం మేం చేస్తుంటే ఎదురుగా వైఎస్సార్ కాంగ్రెస్ ప్రచారానికి ఎలా పోలీసులు అనుమతిస్తారని ప్రశ్నించారు. ప్రశాంతవాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు మేం సహకరిస్తుంటే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గొడవలు సృష్టించి ఓటర్లను బెదిరించాలని చూస్తోందని దీనికి ప్రధానకారకులు భూమన కరుణాకర్ రెడ్డి, అభినయ్ రెడ్డిలే కారణమని స్పష్టం చేశారు. దాడికి ఉసిగొల్పి మాపై నిందలు వేస్తూ ఆరోపణలు చేస్తున్నారని, మాపై దాడి చేసింది ఎవరో ప్రజలందరికీ తెలుసు అన్నారు. రానున్న ఎన్నికలలో ఓటుతో అరాచక పాలనను అంతం చేసి అభివృద్ధిని ఆహ్వానించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మోహన్, సుగుణమ్మ, అన్నా రామచంద్రయ్య, జేబి శ్రీనివాస్, పోలకల మల్లికార్జున్ , అన్నా రామకృష్ణ, కార్పొరేటర్ అన్నా అనిత, చిన్నబాబు, సింగంశెట్టి సుబ్బరాయలు, పాటకం వెంకటేష్, జనసేన నాయకులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, సుభాషిణి, బండ్ల లక్ష్మీపతి రాయల్, బిజెపి పొనగంటి భాస్కర్ పాల్గొన్నారు.





## ప్రజా సంక్షేమానికి దిక్సూచి వైఎస్ఆర్సీ మ్యానిఫెస్టో

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ప్రజలకు అత్యంత ఆవశ్యకతమైన అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి శనివారం ప్రకటించిన వైఎస్ఆర్సీపీ మ్యానిఫెస్టో ప్రజా సంక్షేమానికి చక్కటి దిక్సూచి అని వైఎస్ఆర్సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజి తెలిపారు. ఇందులో ప్రధానంగా విద్య, వైద్య రంగాల అభివృద్ధికి దోహదపడేలా చర్యలు. అంతేకాక ఎస్సీ, ఎస్టీ కాలనీలకు ఉచిత కరెంట్, యువత ఉజ్వల భవితను కాంక్షిస్తూ. ప్రతి జిల్లాస్థాయిలో స్కిల్ డెవలప్మెంట్ హబ్ల ఏర్పాటుకు చర్యలు చారిత్రాత్మకమైన నిర్ణయమని పేర్కొన్నారు. ప్రత్యేకంగా తిరుపతిలో స్కిల్ డెవలప్మెంట్ వర్శిటీ ఏర్పాటుకు చర్యలు చేపట్టారన్నారు. నాడు-నేడు ద్వారా పాఠశాలలు, ఆసుపత్రుల ప్రత్యేక నిర్ణయం సముచితైందని తెలిపారు. పేదల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా రూ.25 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పెంపు, ఫించన్ రూ.3,500కు పెంచుతూ తీసుకున్న నిర్ణయం పేదల పట్ల సీఎం జగన్ కు ఉన్న అభిమానికి నిదర్శమని తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో 66 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహన్రెడ్డి అని తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మ్యానిఫెస్టో అందించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డిని రానున్న ఎన్నికల్లో ప్రజలు విజయాన్ని అందించడం తథ్యమని స్పష్టం చేశారు. తిరుపతిలో సైతం అభివృద్ధిని కాంక్షించిన అభినయరెడ్డి ప్రజాబలంతో గెలుపు తప్పదని తెలిపారు.

# ముస్లింలను దగాకు మతోన్మాద కూటమి నేతల కుట్ర

**- ఓట్లతో కూటమికి గుణపాఠం చెప్పాలి**
**- ముస్లింలకు మైనార్టీ నేతలు పిలుపు**

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** అనాదిగా ముస్లింలు పట్ల వివక్షిత చూపుతూ వారి సర్వనాశనం దిశగా బిజెపి టిడిపి ప్రభుత్వాలు కుట్ర రాజకీయాలకు పాల్పడుతూ యావత్ ముస్లింలను దగా చేశారని వైఎస్ఆర్సిపి మైనార్టీ విభాగం నేతలు ధ్వజమెత్తారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైఎస్ ఆర్సిపి మైనార్టీ నేతలు రీజినల్ కోఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ ఖాదర్ భాషా, రాష్ట్ర కార్యదర్శి చాంద్ భాషా మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో మతోన్మాద బీజేపీ దానితో జతకట్టిన కూటమినేతలు వ్యవహరిస్తున్న ముస్లింల వివక్షతపై మండిపడ్డారు. జరగనున్న సార్వత్రిక ఎన్నికలు ముస్లిం సమాజానికి ఎంతో కీలకమైనదని, రాష్ట్రంలోని యావత్ ముస్లిం సోదరులు పార్టీలకతీతంగా చైతన్యవంతులై మతోన్మాద కూటమికి ఓట్లతో తగిన గుణపాఠం చెప్పా ల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎంతో ఉన్నత ల క్ష్యంతో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించి వారి అభివృద్ధికి బాటలు వేసిన ఘనత దివంగత ముఖ్య మంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డిదేనన్నారు. ఆ రిజర్వేషన్ ను కొనసాగించడంతోపాటు రాజకీయాలలో అనేక ఉన్నతమైన పదవులు కల్పించి ముస్లింల పక్షపాతిగా నిలిచిన వైయస్సార్ తనయుడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డినని స్పష్టం చేశారు. అయితే ముస్లింలం టే వివక్షత చూపే బిజెపి ప్రభుత్వం ముస్లింలు కల్పిస్తున్న నాలుగు శాతం రిజర్వేషన్ ను రద్దు చేస్తామని బహిరం గంగా ప్రకటించిందన్నారు. అలాంటి ముస్లింల వ్యతిరేకి ప్రభుత్వమైన బిజెపితో జతకట్టిన కుటుంబ నేతలు సైతం ముస్లింల నాశనాన్ని కోరే దిశగా అడుగులు వేస్తుందన్నా రు. అయితే


సమావేశంలో మాట్లాడుతున్న
రీజినల్ కోఆర్డినేటర్ సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి

గత ఐదేళ్ల వైఎస్ ఆర్సిపి ప్రభుత్వంలో డిప్యూటీ సీఎం నుంచి ఉప సర్పంచ్ వరకు ముస్లింలకు సమచిత స్థానం కల్పించిందన్నారు. అంతేకాక ముస్లింల సామాజిక ఆర్థిక రాజకీయ అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లింలు పక్షపాతిగా నిలిచారని కొనియాడారు. రానున్న ఎన్నికల్లో ముస్లింల పట్ల కుట్ర రాజకీయాలు నడుపుతున్న మతోన్మాద పార్టీతోపాటు దానికి వత్తాచు పలికే కోట నేతలకు యావత్ ముస్లింలు తమ ఓట్లతో తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా జగన్ ము ఖ్యమంత్రి వైఎస్ జగన్ ను మళ్లీ సీఎంను చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. అలాగే తిరుపతి కార్పొరేషన్ లో ముస్లింలకు 80% రిజర్వేషన్ తో పదవులు కల్పించడం తోపాటు ముస్లింలకు అండగా నిలిచిన భూమన కుటుంబాన్ని ఆదరించి తద్వారా ముస్లింలు అభివృద్ధి పథంలో పయనించేందుకు సన్నిద్ధులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసిపి మైనార్టీ విభాగం నాయకులు అబ్దుల్ కపూర్, ఎస్ఎం బాష, ఎస్ మహమ్మద్, షేక్ సలీం, సయ్యద్ సులేమాన్ పాల్గొన్నారు.